ANN తెలుగు

Follow: @ANNTELUGU

22-08-2025

# మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్   సంపుటి- 22   సంచిక- 259   పేజీలు-08   వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI   REGISTERED NUMBER: APTEL/2003/09316   WWW.EPAPER.MAHAADAILY.C




# మెగా @ 70

## నేడు మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే

### తెలుగురాష్ట్రాల్లో ధూంధాంగా బర్త్ డే సెలబ్రేషన్స్

**హైదరాబాద్, మహా:**

మెగాస్టార్ చిరంజీవి. తెలుగు చిత్ర పరిశ్రమలో ఆయన కొట్టని రికార్డులు లేవు. చేయని పాత్రలు లేవు. ఆయన డ్యాన్స్ చేస్తే ప్రభంజనం. మాస్ మహారాజ్ గా ఇప్పటికీ 70 ఏళ్ళ వయసులోనూ వన్నెతరగని గ్రేస్ తో మెప్పిస్తున్నాడంటే అది మెగా స్టార్ కు మాత్రమే సాధ్యం. సినిమాలు, రాజకీయాలు, అవార్డులు, రివార్డులు, సత్కారాలు, సన్మానాలు.. లక్షలాది మందికి రక్తదాత, ప్రాణదాత, ఓ స్ఫూర్తి చిరంజీవి. లెక్కలేనన్ని రికార్డులు, లెక్కలేనంత అభిమాన సంద్రం మెగా సొంతం. పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ బర్త్ డే జరుపుకుంటున్నారు. ఏడు పదుల వయసులో కూడా యంగ్‌గా, యాక్టివ్‌గా ఉంటూ.. గ్రేస్‌ఫుల్‌గా డ్యాన్సలు వేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు చిరంజీవి. 70వ బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం మెగా ఫ్యాన్స్ తెలుగురాష్ట్రాల్లో ఘనంగా ఏర్పాట్లు చేశారు. తెలుగు సినిమా ఇండస్ట్రీ అనగానే మెగా స్టార్ గుర్తొస్తారు.

మిగతా 2లో

టాప్ న్యూస్

ఏడుగురు ఎమ్మెల్యేల ప్రవర్తనపై

## చంద్రబాబు సీరియస్

- దగ్గుపాటి తీరుపై తీవ్ర ఆగ్రహం



03

## డొంక తిరుగుడు దేనికి ..

- బీజేపీకే మా మద్దతు అని చెప్పొచ్చుగా
- కేటీఆర్‌పై సీతక్క ఫైర్



02

## తమిళ రాజకీయాల్లో పెనుమార్పులు

- విజయ్ సభకు జనప్రభంజనం



02

# జూబ్లిహిల్స్ తెరపై నందమూరి సుహాసిని



## కాంగ్రెస్ తరుపున పోటీచేయించేలా ఎత్తుగడలు

- సీఎం రేవంత్ ముందు సంచలన ప్రతిపాదన
- నందమూరి కుటుంబం మద్దతు తోడైతే..
- హైదరాబాద్ పాలిటిక్స్ లో కాంగ్రెస్ కు కలిసొస్తుందన్న భావన
- పురందేశ్వరి మోడల్ గా సరికొత్త స్కెచ్
- ఇప్పటికే హైకమాండ్ దృష్టికి కూడా ప్రతిపాదన
- సోనియా, రాహుల్ ను కలిసొచ్చిన అజరుద్దీన్
- జూబ్లిహిల్స్ పై దానం చూపు.. రేసులో నవీన్ యాదవ్, ఫహీం ఖురేషి
- అధికార పార్టీ అభ్యర్థిపై అందరిలోనూ ఉత్కంఠ

**హైదరాబాద్, మహా:** జూబ్లిహిల్స్ బైపోల్ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ తరుపున రోజుకోపేరు తెరపైకి వస్తోంది. తెలంగాణ వచ్చాక ఎన్టీఆర్, నారా ఫ్యామిలీ నుండి తెలుగుదేశం పార్టీ తరుపున పోటీచేసిన ఏకైక నేత, అందరితో కలిసిపోయే సౌమ్యురాలిగా పేరున్న నందమూరి సుహాసినిని కాంగ్రెస్ లోకి తీసుకొచ్చి పోటీచేయిస్తే జూబ్లిహిల్స్ లో సునాయాసంగా గెలవడంతో పాటు భవిష్యత్ లో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు కీలక నేతలు సంచలన ప్రతిపాదన చేసినట్లు తెలిసింది.

02



# ఆ 10 మంది ఎమ్మెల్యేలు ఔట్!

## స్పీకర్ కీలక నిర్ణయం

- చిక్కుల్లో దానం.. ఎక్కడుండాలో అక్కడే ఉన్నానంటున్న కడియం
- సై అంటున్న తెల్లం.. నోటీసుల జారీతో సరికొత్త రాజకీయం

**హైదరాబాద్, మహా**

తెలంగాణ పాలిటిక్స్ లో మరో రసవత్తర ఘట్టం ఆవిష్కృతమయ్యే సూచనలు కనబడుతున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని స్పీకర్ నిర్ణయం తీసుకోనున్నట్లు గురువారం మీడియాకు లీకులిచ్చారు. న్యాయ సలహా అనంతరమే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు చెబుతున్నారు. అధికారికంగా ఇప్పటివరకు నోటీసులు జారీచేయకున్నా.. సుప్రీం ఆదేశాల నేపథ్యంలో తప్పనిసరి అని భావిస్తోంది. ఇటీవల ఎమ్మెల్సీలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు నిచ్చిన నేపథ్యంలో మళ్ళీ సుప్రీంకోర్టు ఆదేశించకుండానే ఓ నిర్ణయం తీసుకోవాలన్న సూచనలు అందినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నోటీసులు జారీచేస్తామని లీకులు ఇచ్చారు. బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన

మిగతా 2లో

రేవంత్ ఆదేశంతో సినీ పంచాయతీకి

## శుభం కార్డు

- అర్ధరాత్రి దాకా చర్చలు.. సఫలం
- నేటి నుండి షూటింగ్ లు


02

భర్తపై ఆధారపడనని

## భార్య చెప్పొద్దు

- అలా అయితే పెళ్లి చేసుకోవడం ఎందుకు?
- సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

03



## బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,00,750 |
| 22 క్యారెట్ | 92,300 |
| సిల్వర్ (కేజీ) | 1,16,000 |

# బీటెక్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

## నాణ్యమైన కాలేజీలకు పెంపుకు ఓకే

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ప్రభుత్వం ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలల్లో ఫీజుల పెంపుపై ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఫీజుల పెరుగుదల కేవలం యాజమాన్యాల డిమాండ్ ఆధారంగా కాకుండా.. ఆయా కళాశాలల్లో అందుబాటులో ఉన్న విద్య నాణ్యత, ప్రమాణాలను బట్టి మాత్రమే నిర్ణయించబడుతుందని పేర్కొంది. దీనికి సంబంధించి ప్రభుత్వం కొత్త నిబంధనలను జారీ చేసింది. ఇప్పటికే ప్రవేశాలు, తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో ఈ కొత్త విధానం ప్రాధాన్యతను సంతరించుకుంది. వి



ద్యార్థులకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతోనే ఈ మార్పులు తీసుకొచ్చినట్లు

మిగతా 2లో

# కవిత మరో సంచలన లేఖ

## కేసీఆర్ ఫ్యామిలీలో బొగ్గుసంఘం చిచ్చు

- హర్టయిన కవిత.. తనను వేధిస్తున్నారంటూ ఆవేదన
- రాజకీయ కారణాలతోనే నన్ను తొలగించారు
- కార్మికచట్టాలకు విరుద్ధంగా ఏమిటీ ఎన్నిక?



02

# కేసీఆర్ పిటిషన్ పై హైకోర్టులో వాదనలు

## కేసీఆర్ అడిగినా కమిషన్ రిపోర్ట్ ఇవ్వలేదు

### నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా?



**హైదరాబాద్, మహా :**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారా..? అని తెలంగాణ అడ్వకేట్ జనరల్‌ను తెలంగాణ హైకోర్టు ప్రశ్నించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ , ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టులో వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరఫున సీనియర్ లాయర్లు ఆర్యమ సుందరం, శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. రాజకీయ ఉద్దేశంతోనే ఈ నివేదిక ఇచ్చారని న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు.

మిగతా 2లో




# జూబ్లిహిల్స్ తెరపై నందమూరి సుహాసిని



**హైదరాబాద్, మహా:** జూబ్లిహిల్స్ బైపోల్ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ తరుపున రోజుకోపేరు తెరపైకి వస్తోంది. తెలంగాణ వచ్చాక ఎన్టీఆర్, నారా ఫ్యామిలీ నుండి తెలుగుదేశం పార్టీ తరుపున పోటీచేసిన ఏకైక నేత, అందరితో కలిసిపోయే సౌమ్యురాలిగా పేరున్న నందమూరి సుహాసినిని కాంగ్రెస్ లోకి తీసుకొచ్చి పోటీచేయిస్తే జూబ్లిహిల్స్ లో సునాయాసంగా గెలవడంతో పాటు భవిష్యత్ లో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు కీలక నేతలు సంచలన ప్రతిపాదన చేసినట్లు తెలిసింది. భవిష్యత్ రాజకీయాల దృష్ట్యా నందమూరి కుటుంబం నుండి మహిళా నేత పార్టీలోకి వస్తే సిటీలోని రాజకీయ పరిణామాల్లో కలిసివస్తుందని విశ్లేషిస్తున్నారు. గతంలో నందమూరి పురందేశ్వరి కూడా కాంగ్రెస్ పార్టీలో విజయవంతమైన నాయకురాలిగా ఉండగా, సుహాసిని కూడా అదే విధంగా రాణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఢిల్లీలోని కాంగ్రెస్ హైకమాండ్ ముందుకు కూడా ఈ ప్రతిపాదన వెళ్ళినట్లు సమాచారం. సిటీలో కాంగ్రెస్ పార్టీకి ఒక మంచి ఫేస్, ఆకర్షణ కూడా లభిస్తుందన్న అభిప్రాయాన్ని ప్రతిపాదించిన నేతలు వ్యక్తం చేసినట్లు తెలిసింది. నందమూరి కుటుంబంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీలోని ముఖ్యనేతలు పలువురికి సన్నిహిత సంబంధాలున్నాయి. జూబ్లిహిల్స్ బరిలో సుహాసిని నిలపాలన్న ఎత్తుగడలు ఏమేరకు ఫలిస్తాయో చూడాలి. జూబ్లిహిల్స్ ప్రచారంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా కీలకంగా వ్యవహరిస్తున్నారు.

### టికెట్ కోసం తీవ్ర పోటీ.. సోనియాతో అజర్ భేటీ

జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జిగా మహ్మద్ అజరుద్దీన్ ఉన్నారు. ఇటీవల సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంకలను కలవడంతో టికెట్ ఆయనకే ఖరారవుతుందన్న ప్రచారం జరిగింది. అయితే రాజకీయాల్లో పరిస్థితులే అవకాశాలను నిర్ణయిస్తాయి. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు రాజకీయాలను పరిగణనలోకి తీసుకుని జూబ్లిహిల్స్ ను భారీ మెజారిటీతో గెలవడం ద్వారా పట్టు బిగించాలని చూస్తోంది. ఈ క్రమంలో టికెట్ ఎంపిక ఆషామాషీగా జరగకపోవొచ్చు. ఇదే టికెట్ ను నవీన్ యాదవ్, ఫహీం ఖురేషీ, ఫిరోజ్ ఖాన్ తదితరులు ఆశిస్తున్నారు.

### దానం చూపు

ప్రస్తుతం ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ తాను జూబ్లిహిల్స్ నుండి పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నట్లు సంకేతాలిచ్చారని అనుచరులు ప్రచారం చేస్తున్నారు. జూబ్లిహిల్స్ మైనారిటీలు అధికంగా ఉండడం, మాస్ లీడర్ గా మైనారిటీలతో, ఎంఐఎంతో తనకున్న సంబంధాల నేపథ్యంలో సునాయాసంగా గెలుస్తానని, గెలిచాక మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు చెబుతున్నారు. అయితే మరో ఉప ఎన్నికను కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందా అన్నది సస్పెన్స్ గా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయమే కీలకం కానుంది. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఇప్పటికే జూబ్లిహిల్స్ పై పలు సమావేశాలు నిర్వహించడంతో పాటు ప్రచారానికి ఇన్ ఛార్జిలను కూడా నియమించారు.



# ఆ 10 మంది ఎమ్మెల్యేలు ఔట్!

(మొదటిపేజీ తరువాయి)

కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారు. ఈ నేపథ్యంలోనే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసింది. ప్రధానంగా కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఇందులో కడియం తాను ఎక్కడుండాలో అక్కడే ఉన్నానని చెప్పగా, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి లాంటి నేతలు తాము బీఆర్ఎస్ లోనే ఉన్నామని చెప్పారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నేరుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగానే అన్ని కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ ఎన్నికకు సై అంటున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎంపీగానూ పోటీచేయడంతో తప్పించుకోవడానికి వీల్లేకుండా ఉందని చెబుతున్నారు. దీంతో దానం హైకమాండ్ ముందు ప్రత్యామ్నాయ ప్రణాళికలు, డిమాండ్లు ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది.

**అక్టోబర్ 31 డెడ్ లైన్**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తీర్పు వచ్చిన మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అంతకు మించి సమయం తీసుకోవద్దని సుప్రీం సూచించింది. అలాగే న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని కోర్టు తోసిపుచ్చింది. అయితే స్పీకర్ నోటీసు జారీచేస్తే సుప్రీం శాంతిస్తుందా? దరఖాస్తుల పరిశీలన పేరుతో మరికొన్ని మాసాలు కాలయాపన చేసే అవకాశముందా? అన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద, జి.జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్ పిటిషన్లు దాఖలు చేశారు. బీజేపీ శాసనసభా పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు వేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణ జరిగాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న అనంతరం ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పు వెలువడింది. దీంతో స్పీకర్ కు నిర్ణయం తీసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన 10మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని, ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# మెగా @70



(మొదటిపేజీ తరువాయి)

మెగాస్టార్ చిరంజీవి గత 50 సంవత్సరాల నుంచి తెలుగు సినిమా ఇండస్ట్రీకి ఎనలేని సేవలను అందిస్తున్నాడు. స్వయంకృషితో ఎదిగి భారత చిత్రసీమలో స్పెషల్ గా ఎదిగారు. ఇప్పటివరకు ఆయన చేసిన సినిమాలు యావత్ ప్రేక్షకలోకాన్ని మెప్పించడమే కాకుండా ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనే పెను ప్రభంజనాలను సృష్టించాయి. 70 సంవత్సరాల వయసులో కూడా మాస్ సినిమాలతో మెప్పిస్తూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్నారు. మెగాస్టార్ ఓ సినిమా ఫ్యాక్టరీనే కాదు.. పొలిటికల్ ఫ్యాక్టరీ కూడా. సినిమాలతో ప్రేక్షకులను ఓలలాడిస్తూ తెలుగు రాజకీయాలను ప్రత్యక్షంగా పరోక్షంగా శాసిస్తున్నాడు. మెగాస్టార్ అంటే ఓ ప్రభంజనం. మెగాస్టార్ అంటూ ఓ శాసనం. ఇపుడు విశ్వంభర, అనిల్ రావిపూడి మెగా 157 చిత్రాలు షూటింగ్ లలో ఉండగా, బాబీ మూవీ కూడా త్వరలో పట్టాలెక్కనుంది.

## కేసీఆర్ పిటిషన్ పై హైకోర్టులో వాదనలు

**కేసీఆర్ అడిగినా కమిషన్ రిపోర్ట్ ఇవ్వలేదు**

నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా?

(మొదటిపేజీ తరువాయి)

కమిషన్ నివేదిక ఆధారంగా తీసుకునే చర్యలపై ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం నిర్ణయం చెప్పడానికి సమయం కావాలని ఏజీ కోర్టును కోరారు. దీంతో విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. వాదనల సందర్భంగా పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించిన లాయర్లు కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వకుండా ఆయనకు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చారని, కేసీఆర్ అడిగినా కమిషన్ రిపోర్టు ఇవ్వలేదని వాదించారు. కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేలా కాళేశ్వరంపై ఓ మంత్రి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని, రిపోర్టు వివరాలను సీఎం మీడియా సమావేశంలో వెల్లడించారని తెలిపారు. 60 పేజీల కమిషన్ రిపోర్ట్‌ను మీడియా ప్రతినిధులకు అందజేశారని కోర్టుకు తెలిపారు.

## రేవంత్ ఆదేశంతో సినీ పంచాయతీకి శుభం కార్డు

**అర్ధరాత్రి దాకా చర్చలు..సఫలం**

**నేటి నుండి షూటింగ్ లు**

**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో కార్మికశాఖ అధికారులు, ఫిల్మ్ డెవలప్ మెంట్ విభాగం, సినీప్రముఖులు అందరూ రంగంలోకి దిగి సమ్మెకు తెరదించారు. కార్మికుల సమస్యలు కొన్ని పరిష్కరించి, కొన్ని సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి ప్రభుత్వ అధికారుల కమిటీని నియమించారు. గడచిన 18 రోజులుగా సినీ కార్మికులు చేస్తున్న సమ్మెకు తెర పడింది. తమకు 30 శాతం వేతనాలు పెంచాలంటూ సినీ కార్మికుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 4 నుంచి సమ్మెకు దిగగా, గత 18 రోజులుగా టాలీవుడ్ లో అన్ని సినిమాలు, సీరియళ్లు, వెబ్ సిరీస్ ల షూటింగులు నిలిచిపోయాయి. చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లి తమ షూటింగులు పూర్తి చేసుకుంటున్నారు. ఈ వివాదాన్ని పరిష్కరించడానికి అనేకసార్లు నిర్మాతలకు, ఫెడరేషన్ కు మధ్య చర్చలు జరిగినప్పటికీ అవేవీ కూడా సఫలం కాలేదు. చివరికి టాలీవుడ్ పెద్ద దిక్కుగా ఉన్న చిరంజీవి మధ్య వర్తిత్వం వహించిన సమస్యను పరిష్కరించలేక పోయాయి. దీంతో ఈ వివాదం మరింత తీవ్రమైంది. ఈ క్రమంలోనే లేబర్ కమిషన్ కూడా జోక్యం చేసుకుని కార్మికుల ఫెడరేషన్‌కు బిగ్‌షాక్ ఇచ్చింది. కార్మికుల ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ఫీజులు, ఇప్పటి వరకు అందుకున్న చందాల వివరాలు పూర్తిగా సమర్పించాలని నోటీసులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యను సీరియస్ గా తీసుకోవడంతో.. ఎఫ్ డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కార్మిక శాఖ ఉన్నతాధికారులు రంగంలోకి దిగి ఫెడరేషన్ తో చర్చలు జరిపి కథను సుఖాంతం చేశారు. శుక్రవారం నుండి షూటింగ్ లు తిరిగి ప్రారంభం కానున్నాయి.



# తమిళ రాజకీయాల్లో పెనుమార్పులు

**విజయ్ సభకు జనప్రభంజనం**

**చెన్నై, మహా:** తమిళనాడు రాజకీయ చరిత్రలో తమిళగ వెట్రి కళగం పార్టీ కొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ అన్నారు. 1967, 77లో జరిగినట్లుగా 2026లో కూడా తమిళనాడు రాజకీయాల్లో పెనుమార్పులు సంభవించబోతున్నాయని జోస్యం చెప్పారు. తమ భావజాల శత్రువు బీజేపీ, రాజకీయ విరోధి డీఎంకే అని తెలిపారు. ప్రజల ఉన్నతి కోసం పాటుపడుతున్న తమను ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మదురైఈస్ట్ నుంచి తాను పోటీ చేయనున్నట్లు విజయ్ ప్రకటించారు. తమిళగ వెట్రి కళగం రెండో రాష్ట్రస్థాయి సమావేశాలు ముగింపు నేపథ్యంలో మదురైలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు ప్రజలు ప్రభంజనంలా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ ఆవేశంగా ప్రసంగించారు. తమిళనాడు రాజకీయాల్లో 2026 అసెంబ్లీ ఎన్నికలు ప్రత్యేకంగా నిలిచిపోతాయని విజయ్ అన్నారు. వచ్చే ఏడాది ఎన్నికల్లో టీవీకే అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. తమను తక్కువగా అంచనా వేయొద్దంటూ ప్రధాన రాజకీయ పార్టీలకు హెచ్చరిక పంపారు. 2026 ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్యే పోటీ ఉంటుందన్నారు. బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. తమిళనాడులో టీవీకే అధికారం చేపడితే కచ్చతీవుకు శ్రీలంక నుంచి విముక్తి కల్పిస్తామని విజయ్ హామీ ఇచ్చారు. కులం, మతం కాకుండా తమిళుడికే ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు పెట్టుకుంటున్నాయని అన్నాడీఎంకేబీజేపీ పొత్తును ఉద్దేశించి విమర్శించారు.

# బీటెక్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**నాణ్యమైన కాలేజీలకు పెంపుకు ఓకే**

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం పేర్కొంది.

**కళాశాలల ప్రమాణాల పరిశీలన**

కొత్త ఉత్తర్వుల ప్రకారం, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులను నిర్ణయించే ముందు అనేక అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది. విద్యార్థుల హాజరుశాతం, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహించడం వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే.. కళాశాలలు ఇస్తున్న విద్య నాణ్యత, విద్యార్థులకు లభించే ప్లేస్‌మెంట్ అవకాశాలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనల అమలును కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని.. ఒక సమగ్రమైన నివేదిక ఆధారంగానే ఫీజుల పెంపుపై నిర్ణయం ఉంటుంది. ఈ విధానం వల్ల నాణ్యమైన విద్యను అందించే కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేయడానికి అవకాశం లభిస్తుంది. అదే సమయంలో.. తక్కువ ప్రమాణాలతో నడుస్తున్న కళాశాలలకు ఫీజుల పెంపు ఆశించినంతగా ఉండకపోవచ్చు. ఇది ఇంజనీరింగ్ విద్యలో ప్రమాణాలను పెంచుతుందని ప్రభుత్వం భావిస్తోంది. విద్యార్థులు ఇకపై కేవలం ఫీజుల ఆధారంగా కాకుండా.. కళాశాల నాణ్యతను బట్టి ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మార్పుల వల్ల తెలంగాణలో ఇంజనీరింగ్ విద్య మరింత పారదర్శకంగా, జవాబుదారీగా మారుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు కళాశాలల ఎంపికలో ఈ కొత్త నిబంధనలను దృష్టిలో ఉంచుకోవాల్సి ఉంటుంది.

# కవిత మరో సంచలన లేఖ

**కేసీఆర్ ఫ్యామిలీలో బొగ్గుసంఘం చిచ్చు**

హర్టయిన కవిత.. తనను వేధిస్తున్నారంటూ ఆవేదన

రాజకీయ కారణాలతోనే నన్ను తొలగించారు

కార్మికచట్టాలకు విరుద్ధంగా ఏమిటీ ఎన్నిక?

**హైదరాబాద్, మహా:** సింగరేణి బొగ్గు గని కార్మికులకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన లేఖ రాశారు. సింగరేణి కార్మికులతో కవితకు మొదటి నుండీ అనుబంధంగా ఉండగా, కార్మికుల హక్కుల కోసం ఉద్యమకాలం నుండీ ఆమె పనిచేశారు. ఇపుడు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎన్నిక కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ ఫ్యామిలీలో మరో చిచ్చురేపింది. తనను అధ్యక్షురాలిగా తొలగించి.. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను అధ్యక్షుడిగా నియమించడంపై కవిత భగ్గుమన్నారు. తాను అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో కార్మిక చట్టాలకు విరుద్ధంగా టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సమావేశం నిర్వహించి కొత్త గౌరవ అధ్యక్షుడిని ఎన్నుకున్నట్టుగా ప్రకటించారని ఫైర్ అయ్యారు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్ లో ఈ ఎన్నిక నిర్వహించడాన్ని కూడా ప్రశ్నించారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగిందన్నారు. ఈ మేరకు కార్మికులకు లేఖ రాశారు. ఆడబిడ్డగా పార్టీ మంచి కోరి గతంలో కేసీఆర్ కు రాసిన లేఖను లీక్ చేశారన్నారు. ఆ కుట్రదారులు ఎవరో చెప్పాలని కోరితే తనపై కక్షగట్టారని ఆరోపించారు. ఆ కుట్రదారులు తనను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న సింగరేణి బొగ్గు గని కార్మికులకు కవిత లేఖ రాశారు. పదేళ్లుగా తను ఈ సంఘానికి గౌరవాధ్యక్షురాలిగా ఉంటూ కార్మికులకు సేవ చేశానన్నారు. ఈ అవకాశం దక్కడాన్ని అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రతీ కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా సేవలందించానన్నారు. తెలంగాణలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం పోరాటం చేశానన్నారు. ఈ క్రమంలో తనపై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అయితే.. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేదన్నారు.

**వారసత్వ ఉద్యోగాలు సాధించా..**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి సీఎం కేసీఆర్ ను ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశానని కవిత గుర్తు చేశారు. తన పోరాటంతో సింగరేణిలో 19,463 మంది యువతకు ఉద్యోగాలు ఇప్పించానన్నాను. కార్మికుల క్వార్టర్స్ కు ఉచిత కరెంట్, ఉచిత ఏసీ సదుపాయం ఇప్పించానని గుర్తు చేశారు. కార్మికులకు ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ పది రెట్లు పెంచేందుకు కృషి చేశానన్నారు. ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన కార్మికుల పిల్లలకు ఫీ రీయింబర్స్ మెంట్ అందేలా చేశానన్నారు. ఇప్పుడు తాను గౌరవాధ్యక్షురాలిగా లేకపోయినా ప్రతీ కార్మికుడికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. పదేళ్లుగా ఉద్యమ నాయకురాలిగా ఎలాంటి సేవలందించానో ఇప్పుడు కూలా అలాంటి సేవలే అందిస్తానన్నారు. కార్మికులందరికీ అండగా ఉంటానన్నారు. ఏ చిన్నకష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు.

## డొంక తిరుగుడు దేనికి బిజెపికే మా మద్దతు అని చెప్పొచ్చుగా..

**కేటీఆర్‌పై సీతక్క ఫైర్**

**హైదరాబాద్, మహా :**

యూరియా ఎవరిస్తే వాళ్లకి కేటీఆర్ మద్దతు ఇస్తా అంటున్నాడు.. యూరియా ఇచ్చేది కేంద్రమని కేటీఆర్‌కు తెలియదా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. డొంక తిరుగుడు దేనికి.. బీజేపీకి మీ మద్దతు అని చెప్పుకోవచ్చు కదా? అని అడిగారు. థర్డ్ గ్రేడ్ పార్టీ అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. థర్డ్ గ్రేడ్ అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టినా బీఆర్ఎస్ నేతల్లో అహంకారం తగ్గడం లేదు.. ముఖ్యంగా కేటీఆర్‌లో ఇగో ఇంకా ఎక్కువైందని ఫైర్ అయ్యారు. అర్థం లేని మాటలు మాట్లాడుతున్న కేటీఆర్‌దే డర్టీ మైండ్ అని విమర్శించారు. కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేసిన కేటీఆర్ నోట నీతులు వింటుంటే హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఒకవైపు కేసులు, మరోవైపు ఇంట్లో సమస్యలతో కేటీఆర్ ఫ్రస్టేషన్‌లో ఉన్నారని అన్నారు. తనను సొంత పార్టీ నేతలే వేధిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. ముందు దానిపై స్పందించాలని కేటీఆర్‌కు సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి యూరియా కొరతను సృష్టించాయని ఆరోపించారు.

# భర్తపై ఆధారపడనని భార్య చెప్పొద్దు

## అలా అయితే పెళ్లి చేసుకోవడం ఎందుకు? సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

**మహా :** వివాహ బంధంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. వివాహ బంధంలో భర్త లేదా భార్య తమ భాగస్వామి నుంచి స్వతంత్రంగా ఉండాలని కోరుకుంటున్నానని చెప్పడం అసాధ్యమని అభిప్రాయపడింది. ఎవరైనా స్వతంత్రంగా ఉండాలనుకుంటే వారు వివాహ బంధంలోకి అడుగుపెట్టకూడదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. "వివాహం బంధంలో అడుగుపెట్టిన తర్వాత భర్త లేదా భార్య తాను జీవిత భాగస్వామి నుంచి స్వతంత్రంగా ఉంటానని చెప్పలేరు. అది అసాధ్యం. వివాహం అంటే ఏమిటి రెండు మనసుల కలయిక. రెండు వ్యక్తుల కలయిక. అలాంటప్పుడు భర్త లేదా భార్య ఎలా స్వతంత్రంగా ఉండగలరు? మీ పిల్లలు చిన్నవాళ్లు కాబట్టి మీరు కలిసుంటే సంతోషంగా ఉంటారు. వారు ముక్కలైన ఇంటికి చూడకూడదు. అలా చూడడానికి వారి చేసిన తప్పేంటి? ప్రతి జంట మధ్య ఏదో ఒక వివాదం ఉంటుంది. వాటిని సమన్వయంతో పరిష్కరించుకోవాలి" అని ధర్మాసనం పేర్కొంది. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టు విచారణలో పాల్గొన్న భార్య, తాను ఒక చేతితో చప్పట్లు కొట్టలేనని వ్యాఖ్యానించింది. అప్పుడు సుప్రీంకోర్టు ధర్మాసనం కలుగజేసుకుని కీలక వ్యాఖ్యలు చేసింది. తాము ఇద్దర్ని కలిసుండమని చెబుతున్నామని పేర్కొంది. అది మీ ఒక్కరికి మాత్రమే చెప్పట్లేదదని తెలిపింది. సింగపూర్‌లో నివసిస్తున్న తన భర్త పిల్లల సంరక్షణ, వాళ్లను చూసే హక్కు కోసం మాత్రమే పోరాడుతున్నాడని, విడాకులకు ఒప్పుకోవట్లేదని సదరు మహిళ పేర్కొంది. దీనితో 'మీరు సింగపూర్‌కు ఎందుకు వెళ్లట్లేదు? పిల్లలతో సింగపూర్‌కు తిరిగి వెళ్లడానికి మీకు ఉన్న ఇబ్బంది ఏంటి?' అని ధర్మాసనం హైదరాబాద్‌లో నివసించే భార్యను ప్రశ్నించింది. దీంతో ఆ మహిళ తన ఇబ్బందులను ధర్మాసనానికి వివరించింది.

# ఏడుగురు ఎమ్మెల్యేల ప్రవర్తనపై చంద్రబాబు సీరియస్

## దగ్గుపాటి తీరుపై తీవ్ర ఆగ్రహం

**అమరావతి, మహా :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ వ్యవహార శైలిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస వివాదాలపై వివరణ కోరిన సీఎం, ఆయన తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. అనంతపురంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వేధింపులకు గురిచేస్తున్నారంటూ కొందరు అధ్యాపకులు ఇటీవల ముఖ్యమంత్రికి నేరుగా ఫిర్యాదు చేశారు. దానికి తోడు ఇటీవలి ఎన్టీఆర్ పై వ్యాఖ్యలుపైనా తీవ్రంగా స్పందించిన చంద్రబాబు, తక్షణమే వివరణ ఇవ్వాలంటూ ఎమ్మెల్యేను ఆదేశించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో సీఎంను కలిసిన దగ్గుపాటి తన వాదన వినిపించారు. అయితే, ఆయన వివరణతో సంతృప్తి చెందని సీఎం, ప్రజల సమస్యలు పరిష్కరించాలే తప్ప, వారిని ఇబ్బందులకు గురిచేయవద్దని స్పష్టం చేశారు. తన దృష్టికి ఇప్పటికే చాలా ఫిర్యాదులు వచ్చాయని, ఇదే తీరు కొనసాగితే ఉపేక్షించే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చారు. ఆయనతో పాటు మొత్తం ఏడుగురు ఎమ్మెల్యేల పనితీరుపై హైకమాండ్ ఆందోళనగా ఉంది.

# ఆరోగ్యశాఖలో ఉద్యోగాలే.. ఉద్యోగాలు

## 1623 స్పెషలిస్ట్ డాక్టర్ల పోస్టులకు నోటిఫికేషన్

**హైదరాబాద్, మహా :**

వైద్య ఆరోగ్యశాఖలో భారీ రిక్రూట్ మెంట్ కు ప్రభుత్వం రెడీ అయింది. ఇప్పటికే భారీ ఎత్తున వివిధ ఉద్యోగాలను భర్తీ చేసి గ్రామీణ వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం ఈసారి ఏకంగా 1623 స్పెషలిస్ట్ డాక్టర్ల పోస్టులకు నోటిఫికేషన్ సిద్ధం చేస్తోంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీలు పూర్తయ్యే అవకాశం ఉంది. దీనికి సంబంధించి విధివిధానాలు పూర్తి చేసి నోటిఫికేషన్ విడుదల చేయాలని మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డును ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. దీంతో ఒకటి రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల కానుంది. జిల్లా, ఏరియా ఆసుపత్రులతోపాటు కమ్యూనిటీ సెంటర్లలో వైద్య సేవలు మెరుగు పడనున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య శాఖలో సుమారు 8 వేల పోస్టులని భర్తీ చేసిన ప్రభుత్వం... మరో 7 వేల పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేసింది. ఇందులో భర్తీ ప్రక్రియలో ఉన్న ఉద్యోగాల వివరాలు గమనిస్తే



2322 స్టాఫ్ నర్స్
1284 ల్యాబ్ టెక్నీషియన్
732 ఫార్మసిస్ట్
1931 ఎంపీహెచ్ఎస్ ఫీమేల్
48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్
4 స్పీచ్ పాథాలజిస్ట్
607 అసిస్టెంట్ ప్రొఫెసర్ లు ఉన్నాయి... ఇటీవలే 607 అసిస్టెంట్ ప్రొఫెసర్, 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది.

# మనుషులపై కొంచెం దయ చూపించండి

## రామాంతపూర్ దుర్ఘటనపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** ఒకరు కాదు ఇద్దరు కాదు ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు..వారి ప్రాణాలకు బాధ్యులు ఎవరు? అంటూ ప్రశ్నించిన హైకోర్టు న్యాయమూర్తి ఎలాంటి నోటీసులు లేకుండా కేబుల్ వైర్లు తొలగించారని, అన్ని అనుమతులు తీసుకున్నాకే కరెంట్ స్తంభాలపై వేర్లు ఏర్పాటు చేశామని విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన భారతి ఎయిర్‌టెల్ . ఈ పిటీషన్ విచారణ నేపథ్యంలో రామంతపూర్ ఘటనకు అందరూ బాధ్యులేనని, ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని, ప్రజల పట్ల దయ చూపండని వ్యాఖ్యానించిన హైకోర్టు జస్టిస్ నగేశ్ భీమపాక. అసలు మనుషులే లేకపోతే కేబుల్ వైర్లు ఎందుకని, ఈ ఘటనతో తమకు సంబంధంలేదని తప్పించుకోవడం సరికాదని పేర్కొన్న హైకోర్టు జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం..



# ఓట్లచోరీతోనే మోదీ ప్రధాని

## 'ఓటర్ అధికార్ యాత్ర'లో రాహుల్ గాంధీ

**మహా:** గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలను బీజేపీ తారుమారు చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ 'ఓట్ల చోరీ'ని రాజ్యాంగంపై చేసిన దాడిగా అభివర్ణించారు. ఇకపై ఎన్నికల సంఘం(ఈసీ)తో బీజేపీ కుమ్మక్కై ఓట్ల అవకతవకలకు పాల్పడేందుకు ఎట్టిపరిస్థితుల్లో అనుమతించమని రాహుల్ తేల్చిచెప్పారు. 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా బిహార్‌లోని ముంగేర్‌లో నిర్వహించిన సభలో రాహుల్ గాంధీ బీజేపీ, ఈసీలపై ఈ విధంగా విమర్శల వర్షం కురిపించారు. "ఎన్నికల సంఘంతో కలిసి ఓటరు జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట బీజేపీ ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోంది. అయితే బీజేపీ, ఈసీలు కలిసి బిహార్ ప్రజల ఓటు హక్కును లాక్కునేందుకు 'ఇండియా' కూటమి అనుమతించదు. గత లోక్‌సభ ఎన్నికల ఫలితాలను బీజేపీ తారుమారు చేసింది. ఇప్పుడు కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నిస్తోంది" అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

# మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు
- ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు, రివార్డు అందజేత



**ఎల్బీనగర్,మహా :** మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని, లొంగిపోయినవారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తున్నదని, లొంగిపోయిన మావోయిస్టులు ప్రజల్లో ఉంటూ ప్రజా చైతన్యానికి కృషి చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. గురువారం ఇద్దరు మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు ఎల్బీనగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. లొంగిపోయిన వారిలో స్టేట్ కమిటీ మెంబర్ కాకరాల సునీత అలియాస్ బద్రి ఏరియా కమిటీ మెంబర్ హరీష్ ఉన్నారు. లొంగిపోయిన సునీత పార్టీ సిద్ధాంత కర్తగా, పార్టీ మూలస్థంభంగా పని చేశారు. మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇద్దరు మావోయిస్టుల వివరాలు వివరించారు.

**మావోయిస్టు భావజాల ప్రచారకర్తగా సునీత**

కాకరాల సునీత(62) అలియాస్ బద్రీ అలియాస్ లక్ష్మి అలియాస్ సరోజ అలియాస్ శారద రాజమండ్రిలో 1985లో ఇంటర్మీడి యట్ చదువుతున్నప్పుడు రాడికల్ స్టూడెంట్స్ యూనియన్(ఆర్ఎస్ యూ) పట్ల ఆకర్షితురాలైంది. ఆమె తండ్రి కాకరాల సత్యనారాయణ, విప్లవ రచయితల సంఘంలో ముఖ్యమైన నాయకుడు. ఇతను సీనినటుడిగా పలు చిత్రాల్లో నటించారు. విరసం నాయకుడు వరవరరావు, గద్దర్ తదిత విప్లవకారులు తరచుగా వీరి ఇంటికి వస్తుండడంతో ఈ ప్రభావం కూడా పార్టీ పట్ల ఆమెకు ఆకర్షణకు దోహదపడింది. జనవరి 1986లో సునీత సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ వైపు పూర్తిగా ఆకర్షితురాలై, అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. 1986 నుంచి 1990 వరకు, ఆమె విజయవాడ పట్టణంలో పీపుల్స్ వార్ సెంట్రల్ ఆర్గనైజర్ (CO)గా పని చేశారు. విజయవాడలో పనిచేస్తున్న సమయంలో ఆమెకు టీఎల్ ఎన్ చలం అలియాస్ గౌతమ్ అలియాస్ సుధాకర్ తో పరిచయం ఏర్పడింది. వారి పరిచయం ప్రేమగా మారి, ఆగస్టు 1986లో వివాహం చేసుకున్నారు. సుధాకర్ గతంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల బృందంలో ఒకరు. అనంతరం సునీత 1990 నుంచి 1992 వరకు గుంటూరు పట్టణంలో సెంట్రల్ ఆర్గనైజర్ (CO)గా పనిచేశారు. 1992లో నల్లమల అడవిలోకి వెళ్లి, అక్కడ ఫారెస్ట్ డివిజనల్ కమిటీలో పనిచేసింది. నల్లమలలో ఉన్న సమయంలో ఆమె వెలిగొండ, భైరవకోన ఎన్‌కౌంటర్లలో పాల్గొంది. 2001లో డివిజనల్ కమిటీ సభ్యురాలిగా పదోన్నతి లభించింది. 2001లో భర్త చలంతో కలిసి ఆంధ్రాఒడిశా సరిహద్దు ప్రాంతానికి వెళ్లారు. అక్కడ ఆమె 2006 వరకు పనిచేసింది. AOBలో ఆమె పదవీకాలంలో, ఆమె పూజారిగూడ ఎన్‌కౌంటర్‌లో పాల్గొంది. 2006లో దండకారణ్యం ప్రాంతానికి వెళ్లారు. దండకారణ్యం కార్యకర్తల్లో సైద్ధాంతిక, రాజకీయ అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా సునీత, భర్త చలం విద్యావేత్తలుగా పని చేశారు. 2014లో కుతుల్ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నారు. కాగా, ఈ ఏడాది జులై 5న భర్తతో కలిసి అన్నపురం నేషనల్ పార్క్ జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాల్గొనగా, భర్త చలం చనిపోయాడు. సునీత మొత్తం ఐదు ఎన్ కౌంటర్లలో పాల్గొన్నారు. క్రాంతి అనే మావోయిస్టు పార్టీ మ్యాగజైన్‌కు ఆర్టికల్స్ రాశారు. అయితే, లొంగిపోయిన సునీతకు ఆమెపై ఉన్న రూ, 25 లక్షల రివార్డ్‌అందజేశారు.

**ఏరియా కమిటీ సభ్యుడు అరెస్టు**

భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన చెన్నూరి హరీశ్ అలియాస్ రామన్న అలియాస్ శ్రీను ఏరియా కమిటీ సభ్యుడిగా పని చేశాడు. 2006లో ఏటూరునాగారంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో 10వ తరగతి చదువుతున్నప్పుడు మావోయిస్టు పార్టకి ఆకర్షితుయ్యాడు. మే 2015లో అశ్వినిని వివాహం చేసుకున్నాడు. 2010 నుంచి 2017 వరకు ఆర్థిక సమస్యల కారణంగా హరీశ్ వేర్వేరు ప్రదేశాల్లో పనిచేశాడు. 2017లో మావోయిస్టు పార్టీలో చేరాడు. నవంబర్ 2018లో భార్యకు విడాకులు ఇచ్చిన తర్వాత హరీశ్ మళ్లీ మావోయిస్ట్ పార్టీలో చేరడానికి ప్రయత్నించాడు. ఆ సమయంలో భద్రాచలంలో అరెస్టు చేయబడి, నెల రోజులు వరంగల్ జైలులో ఉన్నాడు. ఆదే జైలులో ఉన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ వ్యవస్థాపకుడు మంచు రమేశ్ తో పరిచయం ఏర్పడింది. 2019లో జైలు నుంచి విడుదలైన మంచు రమేశ్ దగ్గర పనిచేశాడు. 2020 జూన్‌లో పోలీసులు టీపీఎఫ్ కార్యాలయంపై దాడి చేసి రమేశ్, కృష్ణ, మద్దిలేటిని అరెస్టు చేశారు. అనంతరం డిసెంబర్ 2020లో విజయేందర్ పిలుపు మేరకు దామోదర్ అలియాస్ బడే చొక్కారావు చెందిన TSCM బృందంలో చేరారు. దామోదర్ బృందంలో కొన్ని రోజులు పనిచేసిన తర్వాత హరీశ్ చర్ల ఆర్గనైజింగ్ స్క్వాడ్ లో ఆరు నెలలు పనిచేశాడు. జూలై 2021లో బీజాపూర్ నేషనల్ పార్క్ ప్రాంతానికి వెళ్లాడు. అక్కడ మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ బృందంలో మంగిఇంద్రవెల్లి ఏరియా దళంలో చేరారు. భాస్కర్ సూచనలతో నవంబర్ 2021లో మంగిఇంద్రవెల్లి దళంతో కలిసి ఆదిలాబాద్‌కు వచ్చాడు. డిసెంబర్ 2021 చివరి వారంలో నేషనల్ పార్క్ ప్రాంతానికి తిరిగి వచ్చారు. అక్టోబర్ 2022లో మళ్లీ ఆదిలాబాద్‌కు అక్కడి నుంచి నేషనల్ పార్క్ ప్రాంతానికి తిరిగి వచ్చారు. డిసెంబర్ లో నేషనల్ పార్క్ ప్రాంతంలోని టెకమెట్టా వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాడు.

# మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం

## నేడు తెలంగాణ బంద్

**హైదరాబాద్ సిటీ, మహా:** రాష్ట్రంలో 'మార్వాడీ గో బ్యాక్' ఉద్యమం ఊపందుకుంది. ఇప్పటికే పలు తెలంగాణ వ్యాపార సంఘాలతోపాటు పలు ప్రజా సంఘాలు, ప్రొఫెసర్ హరగోపాల్ లాంటి మేధావులు ఈ ఉద్యమానికి గొంతు కలిపారు. ఈ క్రమంలోనే స్థానిక వ్యాపారులపై, ప్రజలపై గుజరాత్, రాజస్థాన్ మార్వాడీలు దౌర్జన్యం చేస్తున్నారంటూ శుక్రవారం తెలంగాణ బంద్ కు ఓయూ జేఏసీ పిలుపునిచ్చింది. ఈ బంద్ కు అనేక వర్తక సంఘాలు, ప్రజాసంఘాలు తమ మద్దతు తెలుపుతూ.. బందులో పాల్గొంటామని ప్రకటించాయి. వరంగల్, నల్గొండ జిల్లాలోని పలు వ్యాపార సంస్థలు ఈ బందులో పాల్గొంటున్నట్టు స్పష్టం చేశాయి. ఇదిలా ఉంటే తమపై విద్వేషపూరిత ప్రకటనలు చేస్తూ, అబద్ధపు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మార్వాడీ వ్యాపారస్తులు తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డికి ఫిర్యాదు చేసారు.

### భారత్‌పై అమెరికా సుంకాల దాడిని వ్యతిరేకించిన చైనా

**మహా:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందని భారత్‌పై అమెరికా పెనాల్టీ సుంకాలు విధించడాన్ని, వాటిని మరింత పెంచుతామని ప్రకటనలు చేస్తుండడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు చైనా పేర్కొంది. వాణిజ్య యుద్ధాలు, ప్రతీకార సుంకాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని స్పష్టం చేసింది. దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భారత్‌లోని చైనా రాయబారి జు ఫీహాంగ్, ఇండియా పట్ల అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని తప్పుపట్టారు. భారత్ చైనా సంబంధాలు మళ్లీ పట్టాలెక్కుతున్న తరుణంలో, ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# నిర్మలా సీతారామన్‌తో డిప్యూటీ సీఎం భట్టి భేటీ

## రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా చూడాలని వినతి

**ఢిల్లీ, మహా:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. గురువారం ఢిల్లీలో పార్లమెంట్ లో నిర్మలా సీతారామన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో భట్టితో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి ఉన్నారు. అంతకు ముందు జీఎస్టీ రేట్ రేషనలైజేషన్ సమావేశానికి హాజరైన భట్టి విక్రమార్క రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా చర్యలు తీసుకోవాలని వాటాకు తగిన విధంగా దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.







నిన్నటి శ్రావణ శోభ తరువాయి...

# శ్రావణ శోభ



**క్షీరాబ్ధి కన్యకకు నీరాజనం**

శ్రీ మహాలక్ష్మికి శ్రావణమాసం ముగింపుదశలో వరమహాలక్ష్మిని వ్రతం, పూజించేందుకు ఆఖరి శుక్రవారం. ఈ అవకాశం స్త్రీలందరం వినియోగించుకుందాం. వరమహాలక్ష్మి అనుగ్రహానికి పాత్రు లౌదాం.

**శ్రావణమాసం స్త్రీలకు ప్రత్యేకం :**

స్త్రీలు, బాలికలు విద్య కొరకు వివాహం కాని స్త్రీలు వివాహం కొరకు వివాహం అయిన వారు భర్త శ్రేయస్సు, సంపదలు, ఉద్యోగం , వ్యాపారం, స్త్రీ సౌభాగ్యం కొరకు తదితర ఏమైనప్పటికి, కుటుంబం యావత్తు సంక్షేమం కాంక్షిస్తూ శ్రీ వర మహాలక్ష్మిని భక్తి శ్రద్ధలతో ప్రత్యేకంగా వివాహిత స్త్రీలు సాంప్రదాయకంగా శ్రావణ మాసం యొక్క ప్రకాశవంతమైన చివరి శుక్రవారం పూజలు, వ్రతాలు నిర్వహించుకునే అవకాశం. గడచిన శుక్రవారాలు వరలక్ష్మి వ్రతం చేసుకోలేని అనివార్య పరిస్థితులు అడ్డంకిగా మారిన నేపథ్యం. వారంతా చివరి శుక్రవారం ఆనందంగా జరుపుకోవచ్చు. గత శుక్రవారాలు చేసుకోలేకపోయామని, ఆఖరి శుక్రవారం శ్రీ వరలక్ష్మి వ్రతం చేసిన ఫలితం దక్కుతుందో లేదో ? అన్న సందేహం. ఆ విధంగా చింతించవలసిన అవసరం లేదంటున్న పండితుల ఉవాచను అందిపుచ్చుకొండి. ఆఖరి శుక్రవారం వరప్రదాయిని వరలక్ష్మి దేవతకు పూజలు, వ్రతం ఆచరించి శ్రీ మహాలక్ష్మి దేవతకు అనుగ్రహానికి పాత్రులు కాగలరు. వరాలను ఇచ్చే లక్ష్మీ మూర్తికి పూజ . ఈ ఆరాధన పద్ధతిలో, ఆమె మహిళా భక్తుల మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం, వారి భర్తల దీర్ఘాయువు, విజయం కోసం వరలక్ష్మి దేవత ఆశీస్సులు పొందుతారు.

**చరిత్ర :**

లక్ష్మి, శ్రీ అని కూడా పిలువబడే లక్ష్మి, సంపద, అదృష్టం, శ్రేయస్సు (భౌతిక, ఆధ్యాత్మిక రెండూ) హిందూ దేవత. ఆమె విష్ణువు భార్య, చురుకైన శక్తి. లక్ష్మి నాలుగు చేతులు హిందూ జీవన విధానానికి ముఖ్యమైనవిగా మానవ జీవిత నాలుగు లక్ష్యాలుగా పరిగణిస్తారు. అవి ధర్మం, కామం, అర్థ, మోక్షం. లక్ష్మి హిందూ మతంలో మాతృదేవత. లక్ష్మి, పార్వతి (శక్తి, ప్రేమ, అందం దేవత), సరస్వతి (సంగీతం, జ్ఞానం, విద్య దేవత) కలిగి ఉన్న త్రిదేవిలో ఆమె కూడా భాగం. భారతదేశపు ప్రాచీన గ్రంథాలలో స్త్రీలందరినీ లక్ష్మి స్వరూపులుగా భావిస్తారు. భార్యభర్తలుగా లక్ష్మి, విష్ణువు మధ్య వివాహం, సంబంధం "హిందూ వివాహాలలో వధూవరుల ఆచారాలు, వేడుకలకు నమూనా"

**పురావస్తు పరిశోధనలు, పురాతన నాణేలు**

క్రీస్తుపూర్వం 1 వ సహస్రాబ్ది నాటికి సిథోపార్థియన్ రాజ్యంలో, భారతదేశం అంతటా లక్ష్మీ దేవికి గుర్తింపు, గౌరవాన్ని సూచిస్తున్నాయి. టిబెట్ వంటి ఆసియాలోని ఇతర హిందూయేతర సంస్కృతులలో కూడా శ్రీ మహాలక్ష్మిని దేవతగా ఆరాధిస్తారు. బౌద్ధమతంలో కూడా ఆరాధిస్తారు. క్రీ.శ 1 వ సహస్రాబ్ది ద్వితీయార్థం నుండి అంచనా వేయబడిన ఆగ్నేయాసియా అంతటా ఉన్న హిందూ దేవాలయాలలో కూడా లక్ష్మి ప్రతిమలు, విగ్రహాలు కనుగొనబడ్డాయి. ఆధునిక కాలంలో లక్ష్మీదేవిని సంపదకు అధిదేవతగా కొలుస్తారు.

**సరస్వతి**

సరస్వతి జ్ఞానం, సంగీతం, కళలు, జ్ఞానం, విద్య హిందూ దేవత. ఆమె బ్రహ్మ సతీమణి. సరస్వతిని దేవతగా పేర్కొనడం ఋగ్వేదంలో ఉంది. వేదకాలం నుంచి హిందూ సంప్రదాయాల ఆధునిక కాలం వరకు దేవతగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. కొంతమంది హిందువులు వసంత పంచమి (వసంత ఋతువు ఐదవ రోజు) పండుగను ఆమె గౌరవార్థం జరుపుకుంటారు, ఆ రోజున చిన్న పిల్లలకు అక్షరాలు రాయడం నేర్చుకోవడంలో సహాయపడటం ద్వారా రోజును జరుపుకుంటారు. సరస్వతి, పార్వతి (శక్తి, సంతానోత్పత్తి, ప్రేమ, సౌందర్యం దేవత), లక్ష్మి (భౌతిక సంపద, శ్రేయస్సు, అదృష్టానికి దేవత) కలిగి ఉన్న త్రిదేవిలో ఆమె కూడా భాగం.

**సర్వాంతర్యామిని శ్రీమహాలక్ష్మి :**

సంపద శ్రేయస్సుకు ఆది దేవత శ్రీమహాలక్ష్మి. ఆ దేవత గురించి ఒక కథలో, లక్ష్మి భృగు మహర్షి భార్య ఖ్యాతికి జన్మించిందని భార్గవి అనే పేరు పెట్టబడిందని చెబుతారు. విష్ణువు భార్యగా లక్ష్మి యొక్క మరికొన్ని అవతారాలు

వారాహి: వరాహ భార్య (పంది అవతార్)

ప్రత్యంగిర: నరసింహ భార్య (సింహంమనిషి అవతారం)

పద్మావతి: వెంకటేశ్వరుని భార్య

రంగనాయకి: రంగనాథుని భార్య

అర్చి: పృథు భార్య

సత్యభామ: కృష్ణుని భార్య

కాళింది: కృష్ణుడి భార్య, యమునా నదిగా కూడా గుర్తించబడింది

విష్ణువు భార్య అవతార పురుషుడు శ్రీ మహా విష్ణువు క్షీర సముద్రం నుండి బయటకు వచ్చిన తర్వాత, లక్ష్మి అసురులను పక్కనపెట్టి దేవతల పక్షాన నిలిచి విష్ణువును తన భర్తగా ఎంచుకుంటుంది. విష్ణువు భార్యగా భూమండలాన్ని శ్రీ మహా విష్ణువు పర్యవేక్షించే క్రమంలో అంతర్భాగంగా మారుతుంది. శ్రీ మహా విష్ణువు అవతరించిన ప్రతిసారీ ఆమె పునర్జన్మ పొందుతుంది. విష్ణువు అవతారాలు దాదాపు ఎల్లప్పుడూ లక్ష్మి అవతారాలతో ఉంటాయి: ఆమె గొడ్డలి పట్టుకున్న యోధుడు పరశురాముడి భార్య ధరణి, యోధుడు రాజు రాముడి భార్య సీత మరియు కృష్ణుడి ప్రియురాలు రాధ. రుక్మిణితో సహా కృష్ణుడి అనేక మంది భార్యలను కూడా లక్ష్మి యొక్క భూ సంబంధమైన రూపాలుగా పరిగణిస్తారు. విష్ణువు భార్యగా, లక్ష్మికి సంపద దేవత. విష్ణువు భార్యగా, ఆమె విధి ఏమిటంటే, మోక్షం కోసం విష్ణువును ప్రార్థించే భక్తుల తరపున జోక్యం చేసుకోవడం. ఆమె నేరుగా మోక్షాన్ని ఇవ్వకపోయినా, సాధారణంగా విముక్తి కోసం ఆమెను విజ్ఞప్తి చేయడం సముచితంగా పరిగణించబడుతుంది, ఎందుకంటే లక్ష్మి, ఆమె ఎప్పుడూ ఒక భక్తుడిని తిరస్కరించదు. విష్ణువుకి భక్తుడికి మధ్యవర్తిత్వం చేయడానికి లక్ష్మిని ప్రార్థించి ఫలితం పొందవచ్చు. అలనాటి భక్త రామదాసు కీర్తన ఆధారంగా చెప్పుకోవచ్చు

**నను బ్రోవమని చెప్పవే, సీతమ్మ తల్లి!**
**నను బ్రోవమని చెప్పవే!**
**నను బ్రోవమని చెప్పు, నారీ సిరోమని!**
**జనకుని కూతురా! జననీ జానకమ్మా!**

దేవత యొక్క ముఖ్యమైన సమిష్టి రూపం అష్ట (ఎనిమిది) లక్ష్మి. ఈ ఎనిమిది వ్యక్తీకరణలలో ప్రతి ఒక్కటి సంపద యొక్క ప్రత్యేక మూలాన్ని అధిష్టిస్తాయి. ఐకానోగ్రఫీలో, అవి ఆయుధాల సంఖ్య, వస్త్రాల రంగు, సహాయక జంతువుల ద్వారా విభిన్నంగా ఉంటాయి; అయితే, తామర పువ్వు అందరికీ సాధారణం.

**అష్ట లక్ష్మిలు**

**ఆదిలక్ష్మి:** అత్యంత పురాతన రూపంగా పరిగణించబడుతుంది; శాంతి దేవత

**ధనలక్ష్మి:** భౌతిక సంపదకు దేవత

**ధాన్యలక్ష్మి:** వ్యవసాయ సంపదకు దేవత

**గజ లక్ష్మి:** జంతువు లేదా పశువుల సంపదకు దేవత

**సంతాన లక్ష్మి:** సంతానాన్ని ప్రసాదించే దేవత.

**ధైర్యం లేదా వీర లక్ష్మి:** యుద్ధంలో సహనం లేదా శౌర్యాన్ని ప్రసాదించే దేవత.

**విజయ లక్ష్మి:** విజయ దేవత

**విద్యా లక్ష్మి:** జ్ఞాన దేవత

మరో విధంగా దయగల దేవత యొక్క యుద్ధ రూపం అయిన విజయ లక్ష్మిని కొన్నిసార్లు దుర్గగా గుర్తిస్తారు. అష్ట లక్ష్మి యొక్క, ఈ ప్రత్యామ్నాయ రూపాలు ఉన్నాయి: ఐశ్వర్య లక్ష్మి (శుభ దేవత), సౌభాగ్య లక్ష్మి (అదృష్ట దేవత), రాజ్య లక్ష్మి (మహిమ దేవత) మరియు వర లక్ష్మి (వరాలను ప్రసాదించే దేవత). దీపావళి లక్ష్మీ పాదముద్రల అలంకరణలు హిందూ దేవత లక్ష్మీ పాదముద్రలను ఆమెకు అంకితం చేసిన పండుగల సమయంలో ఆమెను పూజించేటప్పుడు అలంకరణలుగా చిత్రిస్తారు.

**(మరిన్ని)**

భారతదేశంలోని ఇళ్లలో మరియు దేవాలయాలలో లక్ష్మిని పూజిస్తారు . ఆమెను పూజించినప్పుడు, అది శ్రేయస్సు, అదృష్ట దేవతగా పరిగణించబడుతుంది; ఆమెను విష్ణువుతో పూజించినప్పుడు, అది దైవత్వం, భక్తుడి మధ్య మధ్యవర్తిగా ఉంటుంది. దేశంలోని చాలా ప్రాంతాలలో, కార్తీక మాసంలో (అక్టోబర్‌నవంబర్) జరిగే దీపావళి (దీపావళి) పండుగ సందర్భంగా లక్ష్మీ పూజ నిర్వహిస్తారు. పశ్చిమ బెంగాల్ , అస్సాం , ఒడిశా మరియు త్రిపుర తూర్పు రాష్ట్రాలలో , అశ్వినీ మాసంలో (సెప్టెంబర్‌అక్టోబర్) జరిగే దుర్గా పూజ ముగింపును సూచించే విజయ దశమి తర్వాత ఐదు రోజుల తర్వాత పూజ జరుగుతుంది . దక్షిణ భారతదేశంలో వివాహిత స్త్రీలు సాంప్రదాయకంగా శ్రావణ మాసం (జూలైఆగస్టు) యొక్క ప్రకాశవంతమైన చివరి శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం చేస్తారు, ఇది వరాలను ఇచ్చే లక్ష్మీ మూర్తికి పూజ . ఈ ఆరాధన పద్ధతిలో, ఆమె మహిళా భక్తుల మంచి ఆరోగ్య, శ్రేయస్సు కోసం, వారి భర్తల దీర్ఘాయువు, విజయం కోసం ఆమె ఆశీస్సులు కోరబడతాయి . శ్రావణ మాసములో ను, ప్రతిరోజూ నిత్య పూజలలో లక్ష్మీ పూజ జరుపుకునే ఇళ్లలో, దేవతను లోపలికి ఆహ్వానించడానికి తలుపుల పక్కన ఆమె పాదముద్రల చిత్రాలను చిత్రిస్తారు.అనాదిగా హిందువులు మహాలక్ష్మిని ఇంటిలోనికి ఆహ్వానించడం పరిపాటి. అందుకు పాటించవలసిన నియమనిష్టలు ఆచరించిన వారికి లక్ష్మి ప్రసన్నురాలు అవుతుందని నమ్ముతారు. తద్వారా ఆ ఇంటిలో ధన ధాన్యాలు సమృద్ధిగా వుంటాయని, ఆయువు ఆరోగ్యంతో ఆనందంగా ఉంటారని ప్రతీతి.

**సర్వేజనఃసుఖినోభవంతు.**




- శారదా శృంగేరి
విశ్రాంత అధికారి, విద్యావేత్త
9490261119

రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp- 74369 39999

# ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు






- పాతులోతు పాండు నాయక్
9885333196

అధికార విభజన దేశాన్ని బట్టి మారుతుంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజల ప్రభుత్వం అని అబ్రహం లింకన్ నిర్వచించారు. ఇది ప్రపంచంలో అత్యంత ఆమోదయోగ్యమైన పాలనా వ్యవస్థ. ఈ వ్యవస్థలో పౌరులు తమ నాయకులను నేరుగా లేదా పరోక్షంగా ఎన్నుకుంటారు. అయితే, ప్రజాస్వామ్యం అనేది ఒకే రకమైన పాలనా విధానం కాదు. వివిధ దేశాలు తమ సామాజిక, చారిత్రక, సాంస్కృతిక పరిస్థితులకు అనుగుణంగా విభిన్న ప్రజాస్వామ్య నమూనాలని అనుసరిస్తాయి. ప్రధానంగా ప్రజాస్వామ్య పాలనా విధానాలు మూడు రకాలు. మొదటిది, పార్లమెంటరీ పాలనా విధానం. ఈ విధానంలో కార్యనిర్వాహక వర్గం, శాసనసభ లో అంతర్భాగంగా ఉంటుంది. ప్రభుత్వం శాసనసభకు జవాబుదారీగా ఉంటుంది. రెండవది, అధ్యక్ష పాలనా విధానం (ప్రెసిడెన్షియల్). ఈ విధానంలో కార్య నిర్వాహక మరియు శాసనసభ వర్గాలు స్వతంత్రంగా ఉంటాయి. అధ్యక్షుడికి అధిక అధికారాలు ఉంటాయి. మూడవది, అర్ధఅధ్యక్ష పాలనా విధానం (సెమీప్రెసిడెన్షియల్). ఇది పార్లమెంటరీ మరియు అధ్యక్ష పాలనా విధానాల కలయిక. ఈ విధానంలో అధ్యక్షుడు, ప్రధానమంత్రి ఇద్దరూ అధికారంలో ఉంటారు. అయితే, అధికార విభజన దేశాన్ని బట్టి మారుతుంది. పార్లమెంటరీ పాలనా విధానం అనేది ఒక రకమైన ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థ. ఈ వ్యవస్థలో రెండు రకాల అధిపతులు ఉంటాయి. రాష్ట్రపతి దేశానికి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ, పాలనా పరమైన అధికారాలు తక్కువగా ఉండి, ప్రభుత్వంపై నామమాత్రపు అధికారాలు కలిగి ఉంటారు. ఇందులోనే పాలనా పరమైన అధికారాలతో ప్రధానమంత్రి ప్రభుత్వానికి వాస్తవ అధిపతిగా వ్యవహరిస్తారు. మంత్రివర్గం శాసనసభకు సామూహికంగా బాధ్యత వహిస్తుంది. ప్రభుత్వం శాసనసభలో మెజారిటీ మద్దతు ఉన్నంతకాలం అధికారంలో ఉంటుంది. ఒక మంత్రిపై అవిశ్వాస తీర్మానం వస్తే, మొత్తం మంత్రివర్గం రాజీనామా చేయాల్సి ఉంటుంది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం లేదా శాసనసభలో మెజారిటీ కోల్పోవడం వల్ల ప్రభుత్వం రాజీనామా చేయాల్సి రావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో, ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీని సాధించడం కోసం ఒక పార్టీ ఇతర పార్టీల మద్దతును కోరవచ్చు. ఈ విధంగా ఒకటి కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, దానిని సంకీర్ణ ప్రభుత్వం అంటారు. అధికార పంపిణీ సంకీర్ణంలో భాగమైన పార్టీల మధ్య జరుగుతాయి. ఈ ప్రక్రియలో మంత్రిత్వ శాఖలు, ఇతర కీలక పదవులు ఆయా పార్టీల బలం ఆధారంగా కేటాయిస్తారు. సంకీర్ణంలో భాగమైన పార్టీలన్నీ ఒక ఉమ్మడి లక్ష్యాలు, విధానాలతో కూడిన కార్యక్రమం ఆధారంగా పాలన సాగుతాయి. భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజారిటీ ఉండేది. 1977లో మొదటిసారిగా కేంద్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడింది. 1989 తరువాత దేశంలో రాజకీయ శక్తులు విస్తరించాయి. ప్రాంతీయ పార్టీలు బలం పుంజుకున్నాయి. ప్రజల ఓట్లు వివిధ పార్టీల మధ్య విభజించబడటంతో ఏ ఒక్క పార్టీకి పూర్తి మెజారిటీ రాలేదు. దీంతో వివిధ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఈ పరిస్థితి దేశంలో సంకీర్ణ వ్యవస్థ పరిణామం చెందడాన్ని సూచిస్తుంది. కాబట్టి నిజమైన సంకీర్ణ యుగం 1989లో ప్రారంభమైందని చెప్పవచ్చు. 1989 నుండి 2024 వరకు ఏర్పడిన ప్రభుత్వాల్లో అత్యధికం సంకీర్ణ ప్రభుత్వాలే. .

**సంకీర్ణ ప్రభుత్వ విధానం**

భారతదేశంలో తొలి సంకీర్ణ ప్రభుత్వం 1977లో ఏర్పడింది. 1977లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా అధికారాన్ని కోల్పోయింది. అప్పటివరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ రాకపోవడంతో, జనతా పార్టీ అనేక పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మొరార్జీ దేశాయ్ మొదటి కాంగ్రెస్‌యేతర ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే, ఈ ప్రభుత్వం అంతర్గత విభేదాల కారణంగా రెండు సంవత్సరాల తర్వాత పడిపోయింది. భారతదేశంలో 1989 నుంచి సుమారు రెండు దశాబ్దాల పాటు సంకీర్ణ ప్రభుత్వాలు దేశాన్ని పాలించాయి. ఈ కాలంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (NDA) మరియు యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (UPA) వంటి పెద్ద సంకీర్ణ కూటములు ఏర్పడ్డాయి.

**యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్)**

యునైటెడ్ కింగ్‌డమ్‌లో సంకీర్ణ ప్రభుత్వాలు చాలా అరుదుగా, ముఖ్యంగా యుద్ధాలు లేదా జాతీయ సంక్షోభాల సమయంలో మాత్రమే ఏర్పడతాయి. సాధారణంగా, ఒకే పార్టీకి మెజారిటీ లభించకపోతే, సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుంది. బ్రిటన్‌లో మొదటి ప్రపంచ యుద్ధం (1915-1922) మరియు రెండవ ప్రపంచ యుద్ధం (1940-1945) కాలంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆధునిక కాలంలో, డేవిడ్ కామెరాన్ నేతృత్వంలో 2010లో కన్సర్వేటివ్ పార్టీ మరియు లిబరల్ డెమోక్రాట్స్ పార్టీల మధ్య ఒకే ఒక సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. ఇది 2010 నుంచి 2015 వరకు కొనసాగింది.

**జపాన్**

జపాన్‌లో కూడా తరచుగా సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడతాయి. 1955లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ ఏర్పడినప్పటి నుంచి, ఈ పార్టీ దాదాపుగా జపాన్‌ను సుదీర్ఘ కాలం పాటు పాలించింది. అయితే, ఈ పార్టీకి మెజారిటీ లభించనప్పుడు, ఇతర పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ముఖ్యంగా 1990లలో రాజకీయ సంస్కరణల తరువాత సంకీర్ణ రాజకీయాలు మరింత పెరిగాయి. ఉదాహరణకు, 1999 నుంచి, లిబరల్ డెమోక్రటిక్ పార్టీ మరియు కొమెయ్‌టో పార్టీ కలిసి స్థిరమైన సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి.

కెనడాలో సంకీర్ణ ప్రభుత్వాలు చాలా అరుదు. చారిత్రాత్మకంగా, ఫెడరల్ స్థాయిలో సంకీర్ణ ప్రభుత్వాలు తక్కువగా ఏర్పడ్డాయి. తొలిసారిగా ఒక ముఖ్యమైన సంకీర్ణ ప్రభుత్వం 1864లో ఏర్పడింది. దీనిని "ది గ్రేట్ కోయలిషన్" అని పిలుస్తారు. ఇది కెనడా దేశ సమాఖ్య వ్యవస్థ ఏర్పాటుకు దారితీసింది. తరువాత, మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో (1917-1920) ప్రధానమంత్రి రాబర్ట్ బోర్డెన్ ఒక యూనియనిస్ట్ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే, యుద్ధం ముగిసిన తర్వాత ఈ ప్రభుత్వం రద్దు చేయబడింది. కెనడాలో ఫెడరల్ స్థాయిలో సంకీర్ణ ప్రభుత్వాలు తరచుగా ఏర్పడకపోవచ్చు, కానీ ప్రాంతీయ స్థాయిలో అనేక సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. భారతదేశం, యునైటెడ్ కింగ్‌డమ్, జపాన్, కెనడా వంటి పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశాల్లో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఏ ఎన్నికల్లోనూ ఏ ఒక్క రాజకీయ పార్టీకి పూర్తి మెజారిటీ రానప్పుడు సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు తప్పనిసరి అవుతుంది. అయితే, సంకీర్ణ ప్రభుత్వాలకు కొన్ని సవాళ్లు కూడా ఉంటాయి. భాగస్వామ్య పార్టీల మధ్య విభేదాలు, నిర్ణయాలలో జాప్యం, లేదా భాగస్వాముల మధ్య సఖ్యత లేకపోవడం వంటి సమస్యలు ప్రభుత్వ స్థిరత్వాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. భాగస్వామ్య పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరనప్పుడు ప్రభుత్వం పడిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, చాలా దేశాల్లో, ముఖ్యంగా సంకీర్ణ వ్యవస్థలు ఉన్నచోట, సంకీర్ణ ప్రభుత్వాలు ప్రజాస్వామ్య ప్రక్రియలో ఒక అనివార్య భాగంగా మారింది.

**అధ్యక్ష తరహా పాలన**

అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బ్రెజిల్, మెక్సికో ఈ మూడు దేశాల్లో ప్రజాస్వామ్యం ఉన్నప్పటికీ, వాటి పాలనా విధానాలు వేర్వేరుగా ఉంటాయి. అవి అధ్యక్ష తరహా పాలనను అనుసరిస్తున్నాయి. ఈ పాలనా విధానంలో, దేశాధినేత, ప్రభుత్వాధినేతగా అధ్యక్షుడిని ప్రజలు నేరుగా ఎన్నుకుంటారు. ఈ వ్యవస్థలో, కార్యనిర్వాహక వర్గం, శాసనసభ (పార్లమెంట్) నుండి వేరుగా పనిచేస్తుంది. అధ్యక్షుడు మరియు ఆయన క్యాబినెట్ శాసనసభకు జవాబుదారీగా ఉండరు. కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య అధికారాలు స్పష్టంగా విభజించబడి ఉంటాయి. ఒక వ్యవస్థ మరొక వ్యవస్థపై నియంత్రణను కలిగి ఉంటుంది, కానీ దాని పనిలో జోక్యం చేసుకోదు.

**అమెరికా సంయుక్త రాష్ట్రాలు**

అమెరికాలో అధ్యక్ష తరహా ప్రజాస్వామ్యం ఉంది. అమెరికాలో ఫెడరల్ వ్యవస్థ చాలా బలంగా ఉంటుంది, రాష్ట్రాలకు విస్తృత అధికారాలు ఉంటాయి. దేశాధినేత, ప్రభుత్వాధినేతగా రాష్ట్రపతి వ్యవహరిస్తారు. ప్రజలు నేరుగా ఎన్నుకున్న ప్రతినిధులు ఎలక్టోరల్ కాలేజీ ద్వారా రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. అలాగే, శాసనసభను కాంగ్రెస్ అంటారు, ఇందులో హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్, సెనెట్ సభ్యులను కూడా ప్రజలే ఎన్నుకుంటారు. ప్రభుత్వంలో శాసనసభ, కార్యనిర్వాహక వర్గం, న్యాయవ్యవస్థకు పూర్తి స్వతంత్రంగా ఉంటుంది.

**బ్రెజిల్**

బ్రెజిల్‌లో కూడా అధ్యక్ష తరహా ప్రజాస్వామ్య విధానం అమల్లో ఉంది. ప్రజలు నేరుగా రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఇక్కడ దేశాధినేత, ప్రభుత్వాధినేతగా రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు. రాష్ట్రపతి కార్యనిర్వాహక వర్గానికి నాయకత్వం వహిస్తారు. బ్రెజిల్‌లో 26 రాష్ట్రాలు, ఒక ఫెడరల్ జిల్లా ఉన్నాయి. ఇక్కడ కూడా ఫెడరల్ వ్యవస్థ బలమైన పాత్ర పోషిస్తుంది. ఫెడరల్ రిపబ్లిక్, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వాలకు స్వయంప్రతిపత్తి ఉంటుంది.

**మెక్సికో**

మెక్సికో కూడా అధ్యక్ష తరహా ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తుంది. ఇక్కడ రాష్ట్రపతిని ప్రజలు నేరుగా ఎన్నుకుంటారు. రాష్ట్రపతి పదవీకాలం ఆరు సంవత్సరాలు. మెక్సికో రాజ్యాంగం ప్రకారం, ఒక వ్యక్తి జీవితంలో ఒకేసారి మాత్రమే రాష్ట్రపతిగా పదవి చేపట్టగలరు. వారికి తిరిగి ఎన్నికయ్యే అవకాశం ఉండదు. మెక్సికోలో శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు వేర్వేరుగా పనిచేస్తాయి. మెక్సికో 32 ఫెడరల్ ఎంటిటీలను (రాష్ట్రాలు) కలిగి ఉంది. ఇక్కడ కూడా ఫెడరల్ వ్యవస్థ కీలకంగా పనిచేస్తుంది. ప్రతి రాష్ట్రానికి సొంత ప్రభుత్వం, చట్టాలు ఉంటాయి. ఈ మూడు దేశాల్లో అధ్యక్ష తరహా పాలనను అనుసరిస్తున్నాయి. అధ్యక్షుడికి పాలనా వ్యవహారాలపై పూర్తి అధికారాలు ఉంటాయి. శాసనసభ (పార్లమెంట్) మరియు కార్యనిర్వాహక వర్గం (అధ్యక్షుడు మరియు అతని మంత్రివర్గం) మధ్య స్పష్టమైన అధికారాల విభజన ఉంటుంది. ప్రభుత్వంలో స్థిరత్వం ఉంటుంది. అధ్యక్షుడి నిర్ణయాలు వేగంగా ఉంటాయి. అధికారాల విభజన వలన ఒకరిపై ఒకరికి నియంత్రణ ఉంటుంది. ప్రజలచే నేరుగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు కార్యనిర్వాహక అధికారిగా ఉండడంతో ప్రజాస్వామ్యాలు ప్రజల భాగస్వామ్యం, ఎన్నికలు, ఫెడరల్ వ్యవస్థ వంటి అంశాల్లో వాటి చట్టాలు, ఎన్నికల విధానాలు మరియు పాలనా నిర్మాణం వంటి కొన్ని అంశాలలో స్వల్ప తేడాలు ఉన్నాయి. అయినప్పటికీ,

**సెమీ-ప్రెసిడెన్షియల్ ప్రజాస్వామ్యం**

ఫ్రాన్స్, రష్యా, ఉక్రెయిన్ సెమీప్రెసిడెన్షియల్ ప్రజాస్వామ్య వ్యవస్థను అనుసరిస్తాయి. పార్లమెంటరీ మరియు అధ్యక్ష పాలనా విధానాల కలిసి ఉంటాయి. ఈ విధానంలో అధ్యక్షుడు, ప్రధానమంత్రి ఇద్దరూ అధికారంలో ఉంటారు. పాలనా విధానంలో, ఒకవైపు అధ్యక్షుడు ప్రజలచే నేరుగా ఎన్నుకోబడతారు, మరోవైపు ప్రధానమంత్రిని పార్లమెంట్లోని మెజారిటీ పార్టీ నాయకుడు ఎన్నుకుంటారు. అధ్యక్షుడు దేశాధినేతగా, ప్రధానమంత్రి ప్రభుత్వ అధినేతగా వ్యవహరిస్తారు. ఈ రెండు పదవులు కలిసి అధికారాలను పంచుకుంటాయి.

**ఫ్రాన్స్**

ఫ్రాన్స్ రాజ్యాంగం ప్రకారం, అధ్యక్షుడు (ప్రభుత్వం) మరియు ప్రధానమంత్రి (పార్లమెంట్) మధ్య అధికారాలు విభజించబడ్డాయి. అధ్యక్షుడు దేశాధినేతగా, ప్రధానమంత్రి ప్రభుత్వ అధినేతగా ఉంటారు. అధ్యక్షుడు విదేశీ వ్యవహారాలు, రక్షణ, అంతర్జాతీయ ఒప్పందాలు వంటి కీలక అంశాలపై పూర్తి నియంత్రణను కలిగి ఉంటారు. ప్రధానమంత్రి, దేశీయ పాలన, ఆర్థిక వ్యవహారాలు మరియు క్యాబినెట్ నిర్వహణకు బాధ్యత వహిస్తారు. అయితే, అధ్యక్షుడి పార్టీకి పార్లమెంటులో మెజారిటీ లేకపోతే, అధ్యక్షుడు, ప్రధానమంత్రి వేర్వేరు పార్టీలకు చెందిన వ్యక్తిని ప్రధానమంత్రిగా నియమించాల్సి వస్తుంది. ఈ పరిస్థితిని 'కోహాబిటేషన్' అంటారు. ఈ సమయంలో, అధ్యక్షుడు మరియు ప్రధానమంత్రి వేర్వేరు పార్టీలకు చెందినవారు కావడం వల్ల పాలనలో కొన్నిసార్లు సవాళ్లు ఎదురవుతాయి.

**రష్యా**

రష్యాలో అధ్యక్షుడు అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా వ్యవహరిస్తారు. రక్షణ, విదేశీ విధానం, దేశ భద్రత వంటి కీలక అంశాలపై పూర్తి అధికారం ఉంటుంది. జాతీయ భద్రత మరియు విదేశీ వ్యవహారాలపై చివరి నిర్ణయం తీసుకునే అధికారం అధ్యక్షుడిదే. ప్రధానమంత్రి అధ్యక్షుడికి జవాబుదారీగా ఉంటారు. ప్రధానమంత్రిని నామినేట్ చేసే అధికారం అధ్యక్షుడికి ఉంటుంది. పార్లమెంటులో ప్రధానమంత్రి పదవికి ఆమోదం లభించినప్పటికీ, అధ్యక్షుడు ఎప్పుడైనా ప్రధానమంత్రిని పదవి నుంచి తొలగించగలరు. కాబట్టి రష్యాలో అన్ని ముఖ్యమైన విధాన నిర్ణయాలు, సంస్కరణలు అధ్యక్షుడి ఆమోదంతోనే అమలు అవుతాయి. దేశంలో అత్యున్నత అధికార కేంద్రం అధ్యక్ష పదవిలోనే ఉంది. ఈ లక్షణాల కారణంగా, రష్యాలో సెమీప్రెసిడెన్షియల్ వ్యవస్థ ఉన్నప్పటికీ, ఇది చాలావరకు అధ్యక్ష తరహా పాలనకు దగ్గరగా ఉంటుంది.

నిజానికి, ఏ విధానం సరైనది అనేది దేశంపై ఆధారపడి ఉంటుంది. సంకీర్ణ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి మరింత ప్రాతినిధ్యం కల్పిస్తే, అధ్యక్ష తరహా పాలన వేగవంతమైన నిర్ణయాలను తీసుకుంటుంది. సెమీప్రెసిడెన్షియల్ విధానం ఈ రెండింటి కలయికగా ఉంటుంది. ప్రతి విధానానికీ దానిదైన లాభాలు, సవాళ్లు ఉంటాయి. కాబట్టి చివరికి, ఒక ప్రభుత్వ విధానం ప్రజల సంక్షేమానికి ఎంత అంకితమైంది అనేదే ముఖ్యం.

# బల్కాపూర్ నాలాపై ప్రవాహానికి అడ్డుగా పైపులు వేసి రోడ్లు నిర్మించారు

**రాజేంద్రనగర్, మహా :** మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా పుప్పాలగూడ లోని బహుళ అంతస్తు సముదాయాలు అపర్ణ జినాన్, సాస్ ఐవా, మధ్య ప్రవహించే బుల్కాపూర్ నాలాను మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం పరిశీలించారు. బుల్కాపూర్ నాలాపై సహజ ప్రవాహానికి అడ్డుగా పైపులు వేసి రోడ్లు నిర్మించారు. మురుగునీటి వ్యవస్థను సరి దిద్దకుండా అపర్ణ జినాన్ ప్రక్కనే మురుగు నీటిని హాల్ మార్క్ విసినియా దగ్గర ఉన్న గండిపేట్ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ మీదగా పైప్ లైన్ ను ఏర్పాటు చేశారు. దీని కారణంగా ముష్కిం చెరువు కలుషితం అవుతుంది. మురుగు నీటి కారణంగా ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. మంచినీటి పైపు లైనుపై మురుగు నీరు ప్రవహిస్తున్న, హైదరాబాద్ నగరాలకు నీటి సరఫరా అవుతుంది. త్రాగు నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. ప్రస్తుతం బహుళ అంతస్తుల గుండా ప్రవహించే బుల్కాపూర్ నాలాను పూర్తిస్థాయిలో పునరుద్ధించాలి. సహజంగా ప్రవహించే నీటికి అడ్డు కట్టలను తొలగించాలి. బహుళ అంతస్తు సముదాయాలు కొరకు నిర్మించిన రెడీ మిక్స్ ప్లాంట్లు కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించని కారణంగా వాయు కాలుష్యం పెరగడంతో స్థానిక ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. రెడీమిక్స్ ప్లాంట్లు తో జలా వనరులు కాలుష్యం అవుతున్నాయి. మణికొండ మున్సిపాలిటీ అధికారులు, హెచ్ఎండిఏ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, హైడ్రా, కాలుష్య నియంత్రణ మండలి, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా బుల్కాపూర్ నాలాను పరిశీలించి తక్షణమే నాలాను పునరుద్ధించే కార్యక్రమం చేపట్టాలి, పర్యావరణాన్ని కాపాడాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంతోష్, యాలల కిరణ్, ఆరిఫ్ మొహమ్మద్, రాజేంద్రప్రసాద్, దస్తగిర్ ప్రజా సంక్షేమ కోరకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



# నేతలు మారిన తలరాత మారని చిరు వ్యాపారుల బతుకులు

## దాదాపు పదమూడు ఏళ్ల క్రితం దుకాణాలకు శంకుస్థాపన

- నేటికీ మొదలుకాని పనులు.. ఎదురుచూస్తున్న చిరువ్యాపారులు
- రాజకీయ పార్టీలకు ఎన్నికల హామీలుగా పనికొస్తున్న కాంప్లెక్స్
- ఎన్నికల ముందు హామీలు.. ఏండ్లు గడుస్తున్నా పట్టించుకోని వైనం
- మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రతిపాదించిన దుకాణ సముదాయ స్థలం
- రోడ్డుపై పడ్డ చిరు వ్యాపారుల కుటుంబాలు.. కోర్టు స్టేతో ఆచరణకు బ్రేక్



**ఆమనగల్లు, మహా :** మండలంలో చిరువ్యాపారుల షాపింగ్ కాంప్లెక్స్ కళ కలగానే మిగిలేలా ఉంది. ప్రజాప్రతినిధులు, అధికారులు మారినా చిరువ్యాపారుల రాత మారడం లేదు. 2014లో శ్రీశైలం హైదరాబాద్ రహదారిని కేంద్ర ప్రభుత్వం హైవేగా ప్రకటించి నిధులు మంజూరు చేయడం, రోడ్డు విస్తరణలో భాగంగా 2015లో చిరు వ్యాపారుల దుకాణాలను అధికారులు తొలగించారు. అమనగల్లు మండలం చిరు వ్యాపారాల చింత తిరడం లేదు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కలగానే మిగిలింది.నేతలు మారిన చిరు వ్యాపారుల తలరాత మాత్రం మారలేదు. ఎన్నికలప్పుడు హామీలు గుప్పిస్తున్నారు నాయకులు. తర్వాత మొఖం చాటేస్తున్నారు.చిరు వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్ ఇగ వచ్చే... ఆగ వచ్చే అంటూ ఎదురు చూపులే మిగిలాయి......డబ్బాలు వేసుకుని చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి రోడ్డు వెడల్పుతో వారి జీవితాలు చిద్రమైపోయాయి. తమకు బుక్కెడు బువ్వ పెట్టే అడ్డాలు పోతున్నాయని కొండంత బాధతో స్వచ్ఛంధంగా వారి డబ్బాలను చిరు వ్యాపారులు తొలగించుకున్నారు. రోడ్డుపై చిరువ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని అకస్మాత్తుగా తమ డబ్బాలను తొలిగిపోవడంతో తమ కుటుంబాలు వీధుల పాలయ్యమని చిరు వ్యాపారులు పేర్కొన్నారు. గత కొన్ని ఏండ్లుగా రోడ్డు వెడల్పుతో తాము ఉపాధి కోల్పోతామని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి తమను ఆదుకోవాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసినా తమ గోడు అరణ్య రోదణగానే మిగిలిందని వారు వాపోయారు. రహదారి అభివృద్ధి కొరకు డబ్బాలు కోల్పోయి రోడ్డున పడ్డ చిరువ్యాపారులు దశాబ్దాల పాటు పాలకుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన నేటికి వారి కోరిక మాత్రం తీరడంలేదు. పాలకులు మారుతున్నారు...ప్రభుత్వాలు మారుతున్నాయి, కానీ పేదోడి ఆశలు మాత్రం అడియాశలుగా మిగిలిపోతున్నాయి. పట్టించుకోవలసిన పాలకులు, బాధ్యత కల్గిన అధికారుల ఉదాసీనత షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ముందుకు సాగడంలేదు. దీంతో వ్యాపారులతో పాటు ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూరుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో పట్టణంలో దుకాణాల కొరత ఏర్పడి మధ్య,దిగువ తరగతి వ్యాపారస్థులు అద్దెలభారాలతో ఆర్థికంగా చితికిపోతున్నారు.
~ పట్టణంలో ప్రధాన రహదారికి డబ్బాలు, హోటల్లు, మెకానిక్ షాప్ లు, ఏర్పాటు చేసుకొని వందలాది కుటుంబాలు జీవనోపాధి పొందేవారు. శ్రీశైలం హైదరాబాద్ జాతీయ గుర్తించడంతో రోడ్లపై ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను 2015 ఏప్రిల్ లో అధికారులు పోలీసుల సహకారంతో తొలగించారు. ఆమనగల్లు మండల పరిషత్ ఉన్నత పాఠశాల ముందు భాగంలో దుకాణ సముదాయాలు కేటాయించాలని లేదా అదే స్థలంలో కొద్దిగా వెనక్కి డబ్బులు ఏర్పాటు చేసుకోవడానికి నేతలను అధికారులను చిరు వ్యాపారాలు విన్నవించారు.. ఆమనగల్లులో 222 దుకాణాలకు ... 2016లో మండల పరిషత్ ఎదుట 128, బాలుర ఉన్నత పాఠశాల ఎదుట 57, బస్టాండ్ ఉన్నత పాఠశాల ఎదుట 37 దుకాణాల సముదాయం నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వగా, 2016లో అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు, కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ శంకుస్థాపన చేశారు. నేటికీ 13 సంవత్సరాలు గడుస్తున్నా దుకాణ సముదాయాల నిర్మాణానికి అడుగు ముందుకు సాగడం లేదని చిరువ్యాపారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### అప్పటి మంత్రులతో శంకుస్థాపన

దుకాణాలకు అప్పటి కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. కానీ నేటికీ పనులు మొదలు కాలేదు. దీంతో చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిషత్ ఎదుట 128 దుకాణాలకు, బాలుర ఉన్నత పాఠశాల ఎదుట 57, బస్టాండ్ హై స్కూల్ ఎదుట 37 దుకాణాల సముదాయానికి 2018లో టెండర్ల ప్రక్రియ చేపట్టారు. అయితే అధిక డిపాజిట్ ఇవ్వమనడంతో చిరు వ్యాపారులు కోర్టును ఆశ్రయించారు. దీంతో టెండర్ ప్రక్రియ నిలిచి పోయింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తనను గెలిపిస్తే నిర్మాణాలు చేపడతామని హామీలు ఇచ్చారు.ఎండ్లు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు

### మండల ప్రజా పరిషత్ తీర్మానం చేసినా..

గతంలో మాజీ జెడ్పీటీసీ హరి ప్రసాద్, మాజీ ఎంపీపీ లలిత వెంకటయ్య ప్రత్యేక చొరవ చూపి మండల పరిషత్లో తీర్మానం చేసి దుకాణ సముదాయం నిర్మాణానికి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. 2017లో ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డిని చిరువ్యాపారులు ఆశ్రయించడంతో దుకాణ సముదాయం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి కూడా ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. ప్రజాప్రతినిధుల ఒత్తిడి కారణంగా ఎట్టకేలకు 2018లో రాష్ట్ర ప్రభుత్వం, మండల ప్రజాపరిషత్, బాలుర ఉన్నత పాఠశాల, బస్టాండ్ పాఠశాల ఎదుట దుకాణ సముదాయాలకు అనుమతిచ్చి, టెండర్ల ప్రక్రియ చేపట్టారు.



# మద్యానికి బానిసైన భార్య

**భర్త మందలించడంతో భార్య ఆత్మహత్య**

**రాజేంద్రనగర్ మహా ;** రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని, కిస్మత్ పూర్ లో అరుణ, శేఖర్ అనే దంపతులు కొన్ని రోజులుగా నివాసం ఉంటున్నారు. ప్రతి రోజు అరుణ మద్యం తాగనిదే రోజు గడిచేది కాదు, అలా మద్యానికి బానిసఅయింది. భర్త శేఖర్ మద్యం మంచిది కాదుఅని మందలించడంతో, భార్య అరుణ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. మద్యం ఆరోగ్యానికి హానికరం, అంటూ భార్య అరుణకు భర్త శేఖర్ మందలించడంతో, భార్యకు ఈ మాటలు నచ్చక భర్త లేని సమయంలో మద్యంలో, ఎలుకల మందు కలుపుకొని సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. స్థానికులు హుటాహుటిన అరుణ ను ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ అరుణ మృతి చెందింది.

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.**

బండ్లగూడ కిస్మత్ పూర్ గ్రామంలో, బెల్టు షాపుల నిర్వాహకులు విచ్చలవిడిగా అమ్ముతున్నారు. బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మన సంస్కృతి మన బోనాలు..

**కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.ఎస్ రాధిక**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోనాల ఉత్సవాలు**



**రంగారెడ్డి జిల్లా మహా:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం "సాహిత్య, సాంస్కృతిక విభాగం " ఆధ్వర్యంలో కళాశాలలో తెలంగాణ రాష్ట్ర పండుగ " బోనాల ఉత్సవాలు" ఘనంగా నిర్వహించబడ్డాయి. కళాశాల ఆవరణ నుండి మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు బోనం తయారు చేసి సమీపంలోని పోచమ్మ దేవస్థానానికి తరలి వెళ్ళి అమ్మ వారికి బోనం సమర్పించి అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.ఎస్ రాధిక మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని తెలిపారు. కళాశాల సాహిత్య, సాంస్కృతిక విభాగ కన్వీనర్, తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ... బోనాల పండుగ ప్రాశస్త్యాన్ని వివరించారు. సాహిత్య, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. విద్యార్థి సురేష్ పోతురాజు వేషం వేసి అందరిని అలరించాడు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, అధ్యాపకులు డీవీ రావు, డా.రవి కుమార్, డా.పవన్ కుమార్, డా.నరేందర్ రెడ్డి,డా.వీరా రెడ్డి,శ్రీకృష్ణ, సురేశ్ నాయుడు, డా.నర్సింగరావు, హృదయరాజు, కృష్ణ, డా.కరుణ, డా.సురేఖ, డా.రచన, డా.నీలిమ, ప్రసాద్, వంశీ, శ్రీనివాస్,లిఖిత పాల్గొన్నారు.

# దిగజారుతున్న మీడియా విలువలను పరిరక్షించుకోవాలి

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం**



**షాద్ నగర్, మహా:** సమాజంలో దిగజారుతున్న మీడియా విలువలను పరిరక్షించుకునేందుకు జర్నలిస్టులందరూ ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని టియుడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్ లో టీయూడబ్ల్యూజే ఐజేయు షాద్ నగర్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మఫిషియల్ కమిటీ చైర్మన్ గుడుపల్లి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీంలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎండి సలీం మాట్లాడుతూ.... పడిపోతున్న మీడియా విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందని అన్నారు. సమాజంలో సోషల్ మీడియా వినియోగం ఎక్కువగా పెరిగిపోవడం వల్లనే మీడియాపై విలువలు తగ్గుతున్నాయని వివరించారు. సమాజంలో నాలుగవ స్తంభంగా ఉన్న జర్నలిజాన్ని కాపాడుకునేందుకు కృషి చేయాలని సూచించారు. మీడియా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుందని. ప్రస్తుతం మీడియాలో విప్లవాత్మక మార్పులు వస్తున్నా యని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టులు మీడియా చట్టా లపై అవగాహన పెంచుకోవాలన్నారు. జర్నలిస్టుల చట్టా లకై ప్రెస్ అకాడమీ ఆఫ్ ఇండియా ట్రిబ్యూనల్ గా పని చేస్తుందన్నారు. ఇది సుప్రీంకోర్టు అథారిటీలో పనిచేస్తుంద న్నారు. మీడియా సమాచారాన్ని సేకరించటతో పాటు వ్యవస్థలో వినోదాన్ని ఆనందాన్ని పంచటంలో ప్రజల అవసరాలను తీర్చేదిగా ఉండాలని వ్యాఖ్యనించారు. సమాజంలో ఎవరి మనోభావాలు దెబ్బతీసే విధంగా వార్తలు ఉండవద్దని సూచించారు. ప్రజా అవసరాలను తీర్చే విధంగా జర్నలిస్టులు పనిచేయాలనీ సూచించారు. రానున్న రోజుల్లో జర్నలిస్టుల సంక్షేమానికి మీడియా అకాడమీ పాటు పడుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రతకు పాటు పడుతుందన్నారు. ప్రజల ఆదరణ, గుర్తింపుతోనే జర్నలిస్టులకు రక్షణ కవచ మన్నారు. మీడియా ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు. ప్రజా సమస్యలను, వాస్తవాలను ప్రతిబింబించే విధంగా వార్తలు ఉండాలన్నారు. సమాజంలో ఏవర్గాం మనోభావాలను దెబ్బతీ యవద్దన్నారు. దాటుతుందని, స్వీయ నియంత్రణ మనమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. సోషల్ మీడియా వేగంగా విస్తరిస్తుం దని, కొన్ని పర్యాయాలు హద్దులు దాటి ప్రవరిస్తుందన్నారు. సోషల్ మీడియాకు ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేదన్నారు. సోషల్ మీడి యాను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాలను తీసుకొచ్చే ఆలోచనలో ఉందని వివరించారు. వాస్తవాలను చెప్పటమే జర్నలిస్టులకు రక్షణ.. ప్రజలకు ప్రయోజనాకరంగా ఉంటుందనీ అన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చేందుకు కొత్త మార్గదర్శకాలు రూ పొందుతున్నాయని, త్వరలోనే కార్యరూపం దాల్చనుందన్నారు. జర్నలిస్టు ల సంక్షేమం, రక్షణ కోసం మీడియా అకాడమీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బోనాలు



**రంగారెడ్డి జిల్లా మహా:** తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా యాచారం మండలం, నందివనపర్తి గ్రామంలో గురువారం పోచమ్మ తల్లి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. బోనాల కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్, కంబాలపల్లి ఉదయశ్రీ, మూడేడ్ల వెంకట్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాచారం మండలం, నంది వనపర్తి గ్రామంలోని ఆలయంలో తెల్లవారుజామున అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకం నిర్వహించి తొలి బోనం సమర్పించారు. డప్పుచప్పుళ్ల మధ్య పోతురాజుల విన్యాసాలు, నృత్యాలతో ఊరేగింపుగా వచ్చారు. యువకుల కేరింతలతో సంతోషాల మధ్య బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. సంప్రదాయ బద్ధంగా ముస్తాబైన ఆడపడుచులు నెత్తిన బోనాలతో డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవార్లకు బోనం నైవేధ్యంగా సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. సాయంత్రం వేలాదిగా భక్తులతో అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండేలా చూడాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు. అంటువ్యాధుల బారి నుంచి ప్రజలను కాపాడు తల్లీ అంటూ పోచమ్మను భక్తి శ్రద్ధలతో కొలిచారు.



# అలుగు పారుతున్న షాబాద్ పహిల్వాన్ చెరువు

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా మహా:** షాబాద్ నగరంలో పహిల్వాన్ చెరువు నిండడంతో ప్రాంతంలో జలకల సంతరించుకుందని మధుసూదన్ రెడ్డి అన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా షాబాద్ లోని పహిల్వాన్ చెరువు నిండి అలుగు పారుతుంది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి చెరువు గట్టున ఉన్న ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... షాబాద్ నగరంలో పహిల్వాన్ చెరువు నిండడంతో ప్రాంతంలో జలకల సంతరించుకుందని మధుసూదన్ రెడ్డి అన్నారు. చెరువు ఎప్పుడు నిండుగా కళకళలాడాలని ఆకాంక్షించారు. పరిసర ప్రాంతాలలోని రైతులు పంటలు పండించి, సుభిక్షంగా ఆనందంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం చెరువు అలుగుతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. చెరువులోకి వస్తున్న మురుగు నీరు ప్రత్యేక కాలువ ద్వారా చెరువులకు రాకుండా పనులను ప్రారంభించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించడంతో వెంటనే పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, మహేందర్ గౌడ్, నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, లింగం, నాయకులు దండు రాహుల్, ప్రభాకర్ రెడ్డి, సంజీవరెడ్డి, సుభాష్ రెడ్డి, గౌరీశ్వర్, గౌతమ్, కిషోర్, రఫిక్, రమేష్, శేఖర్, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మన పండగలు తెలుగు సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకలు

**బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ స్పష్టత**



**మందమర్రి, మహా :** మన పండగలు తెలుగు సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ స్పష్టం చేశారు. గురువారం మందమర్రి సర్కిల్ కార్యాలయంలో సింధు ఉత్సవ కమిటీ, శాంతి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతికి, ఐక్యతకు ప్రతీకలని, వాటిని సహోదర భావంతో జరుపుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తుందని అన్నారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రులలో డీజే సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి లేదని ఆయన పునరుద్ఘాటించారు. సోషల్ మీడియా ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతరకర పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాంటివి దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ మత పెద్దలు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ శాంతి కమిటీ సమావేశం లో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్ తదితర పోలీస్ సిబ్బంది, వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భేదాభిప్రాయాలు లేవు.. బేషరతులు లేవు..

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**రంగారెడ్డి జిల్లా మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామాల్లోని పేద ప్రజలు అందరూ సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. యాచారం మండలంలోని తాడిపర్తి, కురిమిద్ద గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, గ్రామపంచాయతీ భవనాలు వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, పలువురు అధికారులతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామాల్లోని పేద ప్రజలు అందరూ సంతృప్తిగా ఉన్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణలో అర్హులకు అందరికీ భేదాభిప్రాయాలు లేకుండా పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని, కోట్లాది రూపాయలతో ప్రతి గ్రామంలోని రోడ్లు, అండర్ డ్రైనేజీ, తాగునీటి వసతి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తాడిపత్రిలో నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఫార్మాసిటీలో భూమి కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని, ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు, మాజీ సర్పంచులు బి. రాజశేఖర్ రెడ్డి, దూస రమేష్ ఎంపీడీవో రాధా రాణి, ఎంపీవో శ్రీలత, వ్యవసాయ అధికారి రఘునాథ్, పంచాయతీరాజ్ డిఈ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మండల అధ్యక్షులు మస్కు నరసింహ, నాయకులు భూపతిగళ్ళ మహిపాల్, గౌడవ కంటి శ్రీనివాస్ రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, వరికుప్పల సుధాకర్, శ్రీకాంత్, జోసఫ్ పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల నిర్మాణ పనులను త్వరగతిన పూర్తి చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడి పేట గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను త్వరగతిన పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలను నిర్మించేందుకు 216 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసిందని స్పష్టం చేశారు. ఇట్టి నిధులతో నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వెల్లడించారు. మరింత వేగంగా భవన నిర్మాణ పనులను చేపట్టాలని అందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పండగలు జరగాలి

## ఆదిలాబాద్ శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ సూచనలు




**ఆదిలాబాద్ మహా :** గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పండుగ సందర్భంగా ఉత్సవాలను శాంతి యుతంగా, భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించేందుకు గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన శాంతి సమన్వయ కమిటీ సమావేశం లో ఆయన ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి హాజరయ్యారు. ప్రజలు శాంతియుతంగా, సామరస్యంతో ఉత్సవాలను నిర్వహించాలనీ, అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సమన్వయం తో పనిచేసి వినాయక నవరాత్రోత్సవాలు, మిలాద్ఉన్నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరిస్తుందన్నారు.ఈ ఉత్సవాలను పురస్కరించుకొని చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి హిందూ ఉత్సవ కమిటీ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అధికారులు తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం , విద్యుత్ తీగలు, కేబుల్స్ సవరణ వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతుందని అన్నారు. జిల్లాలో గత 50 సంవత్సరాల నుండి శాంతియుత వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతున్నాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్ఉన్నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నాయని, భద్రతాపరమైన చర్యలకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాల వివరాలను తెలియజేయాలని, టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మండపాలు ప్రతిష్టించాలని సూచించారు. మండపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని , మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు.

వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్ల ను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడ్స్ , ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, టాయిలెట్స్, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు సందర్భంగా మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.మండపాల్లో సానిటేషన్ జరగాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని, మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని తెలిపారు .గణేష్ మండపాల వద్ద సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ ల పై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. గణేష్ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అందరి సమన్వయం తో విజయవంతం చేయాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, డీఎస్పీ జీవన్ రెడ్డి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్డీవో స్రవంతి, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చెల్లెను కిడ్నాప్ చేసిన అక్క,తల్లి, సోదరి

## కేసు నమోదు చేసిన పోలీసులు

**ఆదిలాబాద్ మహా:** తమకు ఇష్టం లేని పెళ్లి చేసుకుందని చెల్లెల్ని కిడ్నాప్ చేసిందో అక్క. ఇందుకు తల్లి మరో చెల్లి ఇంకా ఇద్దరు సహకరించారు. తనకు పెళ్లి కాకముందే చెల్లి ప్రేమ వివాహం చేసుకుందని ఓర్వలేక కిడ్నాప్ చేసి భార్యాభర్తలను విడదీసే ప్రయత్నం చేసిన ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. కిడ్నాప్ ఘటనలో ప్రధాన నిందితురాలు విజయతో పాటు మరో ఐదురురిపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్టు టూటౌన్ పోలీస్ స్టేషన్ సీఐ కె నాగరాజు తెలిపారు. బుధవారం స్టేషన్ లో మీడియాకు వివరాలు వెల్లడించారు. తన భార్యను ఆమె అక్క విజయ తల్లిసునంద, మరో చెల్లిప్రగతి మరో ఇద్దరు కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని భర్త అలుగుంటి శ్రీనివాస్ ఆగస్టు ఏడున రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన రెండో పట్టణ సీఐ కె నాగరాజు బాధితురాలిని అన్వేషించి మహారాష్ట్ర కిన్వట్ నందు గుర్తించి తీసుకువచ్చి విచారించారు. తన కుటుంబ సభ్యులే తనను బలవంతంగా కిడ్నాప్ చేసి తీసుకు వెళ్లారని ఆమె తెలిపారన్నారు. అప్పటికే మేజర్ అయిన భగత్ మనిషా తన ఇష్టపూర్వకంగానే శ్రీనివాస్ ను పెళ్లి చేసుకుని భర్త తో కలిసి పట్టణంలోని సంజయ్ నగర్ లో నివాసముంటున్నట్టు వివరించారు. చెల్లెలికి




పెళ్లి అయి అక్కకు కాలేదని అక్కవిజయ ఇష్టపూర్వకంగా పెళ్లి జరగలేదని కక్ష సాధింపు చర్యలో భాగంగా భార్యాభర్తలను విడగొట్టే ప్రయత్నం చేసిందని తెలిపారు. అనంతరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో విచారణకు సైతం సహకరించక, సోషల్ మీడియాలో పోలీసులపై దుష్ప్రచారం చేస్తూ, అసత్య ఆరోపణలను చేసిందని ఇన్స్పెక్టర్ తెలిపారు. సొంత చెల్లినే కిడ్నాప్ చేసినందుకు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. సోషల్ మీడియా లో పోలీసులపై దుష్ప్రచారం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లా పోలీసులు మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేస్తున్నదని, కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితురాలైన వ్యక్తి మాటలను, దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మబోరని వివరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ వి విష్ణు ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్టాక్ యార్డ్ నుండి ఇసుక తరలించేందుకు అనుమతి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల స్టాక్ యార్డ్ లో ఉన్న ఇసుకను టి.జి.ఎం.డి.సి. సాండ్ బజార్ కు తరలించేందుకు అనుమతులు ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేలాల స్టాక్ యార్డులో ఉన్న 20 వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలను టి.జి.ఎం.డి.సి. సాండ్ బజార్ కు అనుమతులు ఇచ్చినట్లు వెల్లడించారు. ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఇసుక బజార్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని చెప్పారు. నిరంతర వర్షపాతం కారణంగా జిల్లాలో ఇసుక సేకరణలో అంతరాయం ఏర్పడిందని వివరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ముతక ఇసుక అవసరం ఉన్నందున జిల్లాకు పంపిన ప్రతిపాదన మేరకు, నీటిపారుదల శాఖ, టి.జి.ఎం.డి.సి. జిల్లా రికార్డుల ప్రకారం, ప్రస్తుతం వేలాల స్టాక్యార్డ్లో అందుబాటులో ఉన్న సుమారు 20 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను కేటాయించి రవాణా చేయడానికి అనుమతించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చెన్నూరు ఎస్.బి.ఐ-2 బ్యాంకులో బంగారం, డిపాజిట్లు మాయం..!?

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణం ఎస్.బి.ఐ. బ్రాంచి 2 బ్యాంకులో బంగారం, డిపాజిట్లు కలిసి దాదాపు 4 కోట్ల రూపాయలు మాయం..!? అయినట్లు బ్యాంకు ఆడిట్ అధికారులు గురువారం గుర్తించిన వైనం జిల్లాలో కలకలం రేపింది. బ్యాంకులలో ప్రజల సొమ్ములకు భద్రత ఉంటుందని భావించి ప్రజలు నగదు, బంగారంలను వివిధ బ్యాంకులలో దాచుకోవడం షరా మామూలే. అయితే ఈ బ్యాంకులలో కూడా నగదు, బంగారం, డిపాజిట్లు మాయం కావడంపై ప్రజలు కలవర పడుతున్నారు. చెన్నూరు ఎస్బిఐ 2 బ్యాంకులో ఆ శాఖ ఆడిట్ అధికారులు గురువారం బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన రికార్డులను ఉదయం నుండి కార్యాలయంలో తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ తనిఖీలలో 2 కిలోల 500 గ్రాముల బంగారం, 80 లక్షల రూపాయల డిపాజిట్లలో అవకతవకలు జరిగినట్లు గుర్తించినట్లు సమాచారం. దాదాపు 4 కోట్ల రూపాయల వరకు తేడా రావడంతో బ్యాంకు మేనేజర్ పోలీసులకు సమాచారం అందించారు. దీనితో బ్యాంకు లోపల గడియ పెట్టి పోలీసులు, బ్యాంక్ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. బ్యాంకు క్యాషియర్ రవీందర్ విధులకు రాకపోవడంతో అతనిపై బ్యాంకు సిబ్బందిపై అనుమానాలు




వ్యక్తమవుతున్నాయి..? బంగారం, డిపాజిట్లు మాయమైనట్లు తెలుసుకున్న రామగుండం సిపి అంబార్ కిషోర్ ఝు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బ్యాంకు మేనేజర్ మనోహర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నామని సిపి వెల్లడించారు. అన్ని కోణాలలో విచారణ చేపట్టి వీలైనంత త్వరగా నిందితులను పట్టుకుంటామని స్పష్టం చేశారు. బ్యాంకులో ఎంత మేర అవకతవకలు జరిగాయి అనే విషయాన్ని ఆడిట్ పూర్తి అయిన తర్వాత తెలుసుకొని వివరాలు వెల్లడిస్తామని ఆయన వెల్లడించారు. బ్యాంకులో క్యాషియర్ గా పని చేస్తున్న రవీందర్ అందుబాటులో లేని కారణంగా పూర్తి విషయాలు చెప్పలేకపోతున్నామని ఆయన వివరించారు.



# మార్కెట్ లో పొలాల పండగ సందడి

**ఆదిలాబాద్ మహా :** పొలాల అమావాస్య పండగ సందర్భంగా ఆదిలాబాద్ మార్కెట్ సందడి గా మారింది. తమకు వ్యవసాయంలో సాయం చేసే ఎద్దులపై రుణం తీర్చుకునేందుకు వాటిపై ప్రేమ మమకారంతో ఎడ్ల పండగగా నిర్వహిస్తారు అన్నదాతలు. ఎడ్లను అందంగా ముస్తాబు చేసేందుకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయడానికి రైతులు గ్రామాల నుండి ఆదిలాబాద్ మార్కెట్ కు తరలిరావడంతో మార్కెట్ కళ కళలాడింది. వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పటికీ ఆనవాయితీగా ఆచారం కావడం ఎడ్ల రుణం తీర్చుకునే పండగ కావడంతో రైతులు వస్తువుల కొనుగోలుకు ఆసక్తి చూపారు. దీంతో మార్కెట్ అంతా సందడిగా కనిపిస్తోంది. అంతేకాదు ప్రభుత్వం కూడా పొలాల పండగను అధికారంగా నిర్వహిస్తుండటం విశేషం



# పెట్టుబడిదారులకు కార్పొరేట్లు కొమ్ముగాస్తున్న ప్రభుత్వం విధానాన్ని ఎండ కట్టండి

**కాటారం, మహా :** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి డిమాండ్ చేశారు. గురువారం మలహర్ మండలం కొయ్యూరు లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాలు,స్థాపనల చట్టం 1988 లోని సెక్షన్ 1617 కి సవరణ చేస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జులై 5 న ప్రభుత్వం జీవో 282ను విడుదల చేసింది. పని దినాన్ని చట్టబద్ధం చేసింది.ఈ జీవో పెట్టుబడిదారులకు కార్పొరేట్ల సంస్థలకు ప్రయోజనాలు మరియు లాభాపేక్ష కోసమే ఉద్దేశించబడినది. ఈ జీవో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమ దోపిడీకి గురి అవుతారు. వ్యాపారం సవ్యంగా చేసుకునే పరిస్థితి ఉండదు కావున కార్మికులు ఐక్యంగా ఈ జీవో రద్దు కోసం కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పోరాడాలని పార్వతి పిలుపునిచ్చారు.

# పనుల జాతర 2025.. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**భూపాలపల్లి, మహా :** ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు చేపట్టిన పనుల జాతర 2025 కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులు ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఆగస్టు 22వ తేదీన నిర్వహించనున్న పనుల జాతర 2025 కార్యక్రమంపై ఎంపిడిఓలు, ఎంపీఓలు, డిపిఓ, పీఆర్ ఇంజినీర్లు, ఏపీఓలతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా, ఫలప్రదంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల జాతర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పథకాల అమలును ప్రజలకు తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి మండలంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 22న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలల్లో 3.93 కోట్ల వ్యయంతో 1075 పనులు చేపట్టనున్నామని మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు భాగస్వాములు కావాలని తెలిపారు. పనుల జాతర 2025 లో భాగంగా ఆగష్టు 22న పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభం, కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభించడం, నూతనంగా గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాకలు, అజోల్ల, చెక్ డామ్స్, కంపోస్ట్ పిట్స్, పౌల్ట్రీ షెడ్స్, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఆగస్టు 22న కనీసం ఒక పనికి భూమి పూజ చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని రోజులు చేసిన దివ్యాంగుల కుటుంబాలను గుర్తించి వారిని సన్మానించాలన్నారు. గ్రామంలో నిబద్ధతతో పనిచేసిన మల్టీపర్పస్, పారిశుద్య కార్మికులను గుర్తించి సమావేశంలో వారిని సన్మానించాలని తెలిపారు. అలాగే గ్రామంలో స్వచ్ఛందంగా చెట్లు పెంపకంలో పాల్గొని ఇతరుల భాగస్వామ్యతో పచ్చదనాన్ని పెంపొందించడానికి తోడ్పాటు అందించిన వ్యక్తులను, కుటుంబాలను గుర్తించాలని వారిని కూడా సన్మానించాలని సూచించారు. నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాలు పెంచే పనులను చేపట్టిన లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా సన్మానం చేయాలన్నారు. ఫలవనాలు వనమహోత్సవం కింద ఈత మొక్కలు, తాడిచెట్లు మరియు పండ్ల తోటలు పెంపకం లాంటి పనులను చేపట్టాలన్నారు. గుర్తించిన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన సూచించారు.

# సైబర్ నేరస్తుడికి జైలు శిక్ష

**హన్మకొండ మహా;** సైబర్ నేరాలకు అలవాటు పడిన నిందితుడు బిదూర్ మహతో, వయసు: 35 సంవత్సరాలు, జంతారా జిల్లా, ఝూర్ఖండ్ రాష్ట్రానికి చెందిన వాడు ఇతను తరచుగా ఆన్లైన్ మోసాలు, చాటింగ్ మోసాలకు పాల్పడుతూ, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. కాకతీయ విశ్వవిద్యాలయం పోలీస్ స్టేషన్లో 2 కేసులు, సుబేదారి పోలీస్ స్టేషన్లో 2 కేసులు, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదయ్యాయి. నిందితుడు బిదూర్ మహతో, జూపాక అర్చన అనే వ్యక్తికి ఫోన్ చేసి ఎస్బిఐ క్రెడిట్ కార్డుకు సంబంధించిన అధికారినంటూ , రూ.63,837/ మోసం చేశాడు. బాదితుడు ఇచ్చిన ఫిర్యాదు తో కేయుసి పోలీసులు కేసు నమోదు ఈ కేసు ఆధారంగా నిందితుడిని పీటీ వారెంట్ మీద కోర్టు హాజరు పరచగా, విచారణ అధికారి చార్జ్షీట్ దాఖలు చేశారు. తదనంతరం, 20082025 న మానీయులు III అదనపు జేఎఫ్సి ఎం కోర్టు, హన్మకొండ నిందితుడిని దోషిగా నిర్ధారించి, ఒక సంవత్సరం 29 రోజుల జైలు శిక్షతో పాటు రూ.5,000/ జరిమానా విధించిందని గిరి కుమార్ కల్కోటా స్టేషన్ హౌస్ ఆఫీసర్/డీఎస్పీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్వ రంగల్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TGCSB) ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఎవరికైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నంబర్ లేదా cybercrime.gov.in వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు. ఇలా ఫిర్యాదు చేయడం ద్వారా కోర్టుల ద్వారా నిందితులకు శిక్షలు విధింపచేయడమే కాకుండా, మోసపోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నారు.



# పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది

**హన్మకొండ మహా;** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన సుధాకర్, సంపత్ కుమార్, రవీందర్, కిరణ్ కుమార్ తో పాటు తదితర 15 మందిని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు పోలీసుల పై నమ్మకం, భరోసా కల్పించాలని సూచించారు. నిరుపేద ప్రజలకు న్యాయ పరంగా అండగా ఉండాలని సీపీ దిశానిర్దేశం చేశారు.



# రైతులకు పంట నష్టం పరిహారం చెల్లించాలి

## సిపిఎం డిమాండ్

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మహా :** కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం జైత్పూర్ బోర్డ్ గ్రామంలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అడా ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో వాగులో ప్రవహించిన నీరు పత్తి పంటలను ముంచెత్తింది. ఫలితంగా సుమారు 10 మంది రైతుల 30 ఎకరాల పత్తి పంట పూర్తిగా నాశనం అయింది. ఈ నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దోత్రే వెంకటేష్కు వినతిపత్రం సమర్పించారు. పంట నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎకరానికి కనీసం 50వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ ఈ అంశంపై సానుకూలంగా స్పందిస్తూ వ్యవసాయ అధికారులను వెంటనే సంఘటన స్థలానికి పంపించి, నీటమునిగిన పంట చేలు పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అనంతరం నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్, గెడం టీకానంద్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలకు పూజలు చేయండి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపు

**భూపాలపల్లి, మహా :** వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన మట్టి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వలన జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంలో ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా, ఆనందోత్సాహంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పండుగ రోజు 2 వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీలో సత్తా చాటుతున్న మహిళా పోలీసులు


**హన్మకొండ మహా;** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహిళా పోలీసులు డ్యూటీలో తమ సత్తా చాటుతున్నారు. వారు కేవలం రిసెప్షన్, కంప్యూటర్ ఆపరేటర్లకే పరిమితం కాకుండా, అన్ని రకాల విధులను నిర్వహిస్తూ తగ్గేదేలే అంటున్న మహిళా పోలీసులు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మహిళలకు అన్ని స్థాయిల బాధ్యతలను అప్పగించగా, హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా పోలీసులు అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహించి తమ అంకితభావాన్ని, ధైర్యాన్ని చాటుకున్నారు. ఈ పరిణామం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో మహిళా సాధికారతకు కొత్త అధ్యాయం పలికింది.



# ప్రాణం తీసిన పబ్జీ

## ఆటకు బానిసై విద్యార్థి ఆత్మహత్య

**భైంసా మహా:** పబ్జీ గేమ్ కు బానిసగా మారిన విద్యార్థి ఒకరు ప్రాణం తీసుకున్న విషాదకర ఘటన నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని అనందనగర్ కాలనీలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ లోని మౌళాలి ప్రాంతానికి చెందిన బేతి సంతోష్, సాయిప్రజ దంపతులు గత కొంత కాలంగా భైంసాలోని ఆనంద నగర్ కాలనీలో నివాసముంటూ వ్యాపారం నిర్వహిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు రిశేంద్ర హైదరాబాద్ లోని భాష్యం స్కూల్లో తొమ్మిదవ తరగతి పూర్తి చేసుకొని పదవ తరగతిలో చేరాల్సి ఉంది. అయితే బేతి రిశెంద్ర గత కొంత కాలంగా పబ్జి గేమ్ కు బానిసగా మారాడు. వేసవి కాలం నుంచి పబ్జి గేమ్ ఆట ఆడటానికే పరిమితమయ్యాడు. ఇదే క్రమంలో చదువుపై నిర్లక్ష్యం చేసి పదవ తరగతి కోసం పాఠశాలకు వెళ్లకుండా ఇక్కడే ఉండిపోయాడు. తల్లితండ్రులు ఎన్ని విధాలుగా నచ్చ చెప్పిన చదువుపై ద్యాస పెట్టకుండా సమయమంతా పబ్జి ఆట ఆడటంలోనే గడిపేవాడు. పబ్జి ఆటకు బానిసగా మారిన కుమారుడిలో మార్పు తెచ్చి చదువుపై దృష్టి పెట్టె దిశగా తల్లి



తండ్రులు ఎన్ని ప్రయత్నాలు చేసిన ఫలితం రాలేదు. చివరి ప్రయత్నంగా గత రెండు మూడు రోజుల నుంచి కుమారుడికి కుటుంబీకులు పబ్జి గేమ్ ఆడకుండా కట్టడి చేసినట్లుగా తెలిసింది. దీంతో డిప్రెషన్ కు లోనైన సదరు విద్యార్థి మనస్థాపం చెంది నిన్న సాయంత్రం వేళలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భైంసా పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేపట్టారు. మృతదేహన్ని పోస్టుమార్గం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పాముకాటుతో బాలుడు మృతి

**సిర్పూర్ మహా :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఎల్లూరు గ్రామానికి చెందిన కొడుప నవదీప్ (11) అనే చిన్నారి పాముకాటుతో ప్రాణాలు కోల్పోయాడు బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అకస్మాత్తుగా పాము కాటేయడంతో బాలుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. పరిస్థితి గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని తొలుత కాగజ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అయితే మార్గమధ్యంలోనే చిన్నారి మృతి చెందడంతో కుటుంబంలో శోకసంద్రం అలుముకుంది. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం తల్లిదండ్రులు, బంధువులను కంటతడి పెట్టించింది.స్థానికులు మాట్లాడుతూ – గ్రామీణ ప్రాంతాల్లో పాముకాటుకు సరైన అవగాహన, తక్షణ వైద్య సౌకర్యాలు లేకపోవడమే ఇలాంటి విషాదాలకు కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సేవలను మరింత బలోపేతం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





# ప్రభాస్ వింటేజ్ లుక్ లీక్.. ఫౌజి టీమ్ హెచ్చరిక!

## ప్రభాస్ తాజా చిత్రం ఫొటో లీక్‌పై యూనిట్ హెచ్చరిక

ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న తాజా చిత్రం 'ఫౌజి' (ప్రచారంలో ఉన్న టైటిల్). 'సీతారామం' మూవీ ఫేమ్ హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా సెట్స్ నుంచి వింటేజ్ లుక్‌లో కనిపిస్తున్న ప్రభాస్ లుక్ లీక్ అయింది. విడుదలైన కొద్ది క్షణాల్లోనే ఆ ఫొటో వైరల్ అయింది. పలువురు నెటిజన్లు షేర్ చేశారు. ప్రభాస్ లుక్ ట్రెండింగ్‌లోకి రావడంతో మూవీ టీమ్ సీరియస్‌గా స్పందించింది. 'మా సినిమా గురించి ఎంతోమంది ఎదురు చూస్తున్నారని మాకు తెలుసు. మీకు అద్భుతమైన విజువల్స్ అందించేందుకు యూనిట్ ఎంతో కష్టపడుతోంది. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో లీక్ అయిన విషయం మా దృష్టికి వచ్చింది. ఇలాంటి లీక్‌లు మా విశ్వసనీయత, నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ప్రభాస్ లుక్ లీక్ చేసినా, షేర్ చేసినా వాళ్ల ఐడీలు బ్లాక్ చేయడంతో పాటు సైబర్ క్రైమ్ నేరం కింద పరిగణించి కేసులు పెట్టి, కఠిన చర్యలు తీసుకుంటాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్ చంద్రశేఖర్.



# హోటల్ రూమ్‌కు రావాల్సిందే.. నటికి రాజకీయ నేత వేధింపులు!

**తిరువనంతపురం:** కేరళలో మరో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. మలయాళ నటి తాజాగా.. ఓ యువ రాజకీయ నాయకుడిపై వేధింపుల ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. దీంతో, ఆరోపణలు రాజకీయంగా చర్చకు దారి తీశాయి. బాధితురాలు సదరు వ్యక్తి పేరు చెప్పకపోయినప్పటికీ కాంగ్రెస్ నేతను టార్గెట్ చేసి బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. వివరాల ప్రకారం.. కేరళలో మలయాళ నటి రీనీ ఆన్ జార్జ్ తాజాగా సంచలన ఆరోపణలు చేశారు. తాజాగా ఆమె సోషల్ మీడియా పోస్టులో.. 'కేరళకు చెందిన ఓ యువ రాజకీయ నాయకుడు తనను హోటల్‌కు రమ్మంటున్నాడని అన్నారు. తనకు అభ్యంతరకరమైన సందేశాలు పంపిస్తూ వేధిస్తున్నాడని సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేసింది. గత మూడేళ్లుగా ఇలా జరుగుతోందన్నారు. అయితే, సదరు నేత వేధింపులకు సంబంధించి.. ఆ పార్టీలోని సీనియర్లకు ఈ విషయంపై ఫిర్యాదు కూడా చేసినట్టు తెలిపారు. అయినా కూడా ఆయనపై చర్యలు తీసుకోకుండా.. ఉన్నత పదవులు ఇస్తున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు నేత.. తనను మాత్రమే కాదు.. ఇప్పటి చాలా మంది యువతులను ఇలా వేధించినట్టు తనకు తెలుసంటూ వ్యాఖ్యలు చేశారు. అయితే, పోస్ట్‌లో మాత్రం ఆమె ఎక్కడా.. అతడి పేరును, రాజకీయ పార్టీని ప్రస్తావించలేదు. దీంతో, నటి ఆరోపణలపై కేరళలో రాజకీయ దుమారం చెలరేగింది. బీజేపీ మాత్రం ఆమె ఆరోపణలపై స్పందిస్తూ.. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాహుల్ మమ్‌కూటథిల్ టార్గెట్ చేసింది. ఆయనే వేధింపులకు పాల్పడుతున్నారని కాషాయ నేతలు మండిపడుతున్నారు. రాహుల్ పేరు ప్రస్తావిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. తక్షణమే రాజీనామా చేయాలని బీజేపీ మార్చ్ నిర్వహించింది. కాగా, రాహుల్ మమ్‌కూటథిల్ ప్రస్తుతం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేస్తున్నాడు. ఇదిలా ఉంటే రచయిత్రి హనీ భాస్కరన్ కూడా రాహుల్ మమ్‌కూటథిల్‌పై ఆరోపణలు చేశారు. తనను కూడా వేధింపులకు గురి చేశాడని తెలిపింది. సోషల్ మీడియాలో పదే పదే సందేశాలు పంపి వేధించాడని ఆమె ఆరోపించింది. ప్రస్తుతం ఈ వ్యవహారం పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. యూత్ కాంగ్రెస్‌లో మహిళలను కూడా ఇలానే వేధించినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సదరు కాంగ్రెస్ నేత వేధింపుల వ్యవహారం కేరళలో కొత్త చర్చకు దారి తీసింది.



# పాపను దత్తత తీసుకుని మంచి జీవితం ప్రసాదిస్తా..

35 ఏళ్లు వచ్చినా ఇంకా సింగిల్‌గానే ఉంది బుల్లితెర నటి జాస్మిన్ భాసిన్. పెళ్లి సంగతేమో కానీ కూతురు కావాలంటోందీ ముద్దుగుమ్మ. తప్పకుండా ఓ పాపను దత్తత తీసుకుంటానని గతంలోనే చెప్పింది. సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించిన జాస్మిన్.. మరోసారి ఆ విషయాన్ని ప్రస్తావించింది. అసలు పాపను దత్తత తీసుకోవాలన్న ఆలోచన ఎప్పుడొచ్చింది? అన్న అభిమాని ప్రశ్నకు ఇలా స్పందించింది.

### అందుకే దత్తత ఆలోచన

నేను ఇల్లు వదిలి వచ్చేసినప్పుడు చాలా కష్టాలు అనుభవించాను. అప్పుడే అనుకున్నా.. నాకంటూ మంచి జీవితం సంపాదించుకున్నప్పుడు కచ్చితంగా మరొకరికి లైఫ్ ఇవ్వాలని నిర్ణయించుకున్నా.. అందుకే ఓ పాపను దత్తత తీసుకుంటాను అని చెప్పుకొచ్చింది. హిందీ బిగ్‌బాస్ 14వ సీజన్‌లో ఉన్నప్పుడు కూడా ఈ విషయం గురించి మాట్లాడుతూ.. నేను కచ్చితంగా పెళ్లి చేసుకుంటానని చెప్పలేను.

### అలాంటి పెళ్లయితే చేసుకోను

ఒకవేళ వైవాహిక బంధంలోకి అడుగుపెట్టకపోయినా పర్వాలేదు. మంచి మనిషి దొరికితే పెళ్లి చేసుకుంటా.. లేదంటే ఏదో ఒకర్ని మ్యారేజ్ చేసుకుని తర్వాత విడిపోవాల్సి రావడం నాకైతే ఇష్టం లేదు. ఇకపోతే ఒక చిన్నారిని దత్తత తీసుకుని తనకు మంచి జీవితాన్ని ప్రసాదించాలనుకుంటున్నాను అని తెలిపింది. దిల్ సే దిల్ తక్, నాగిన్ 4 వంటి సీరియల్స్‌తో జాస్మిన్‌కు పాపులారిటీ వచ్చింది. అర్ధ సర్బత్ దే భలే దీ, వార్నింగ్ 2, బద్నాం వంటి పంజాబీ చిత్రాల్లోనూ నటించింది. ద ట్రేటర్స్ అనే రియాలిటీ షోలోనూ పాల్గొంది.



# తిరుమలలో నాగచైతన్య దంపతులు..

అక్కినేని జంట నాగచైతన్యశోభిత.. తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో చైతూశోభిత.. స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపంలో నాగచైతన్య దంపతులని పండితులు ఆశీర్వదించారు. ఈ క్రమంలో ఫొటోలు వైరల్ అవుతున్నాయి. కెరీర్ విషయానికొస్తే నాగచైతన్య.. ఈ ఏడాది 'తండేల్'తో హిట్ కొట్టాడు. ప్రస్తుతం కార్తిక్ వర్మ దర్శకత్వంలో ఓ సూపర్ నేచురల్ హారర్ మూవీ చేస్తున్నాడు. ఇది కాకుండా కొరటాల శివతోనూ కొత్త సినిమా చేయబోతున్నాడని గత కొన్నిరోజులుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. మరోవైపు శోభిత మాత్రం పెళ్లి తర్వాత కొత్త చిత్రాల్లో నటిస్తున్నట్లు లేదు. చాలారోజుల తర్వాత వీళ్లు మరోసారి జంటగా కనిపించడంతో అభిమానులు ఆనందపడిపోతున్నారు.

# నాలో మార్పు వచ్చింది.. ఇకపై అలా చేయను : సమంత

ఒకప్పుడు వరుస సినిమాలతో దూసుకెళ్లిన సమంత..ఈ మధ్యకాలంలో మాత్రం కాస్త వెనక్కి తగ్గింది. మయోసైటిస్ వ్యాధితో కొన్నాళ్లు ఇబ్బంది పడ్డ సామ్.. దాన్ని నుంచి పూర్తి కోలుకొని మళ్లీ మునుపటి అందంతో కనిపిస్తూ, కెమెరా ముందుకు వచ్చింది. అయితే గతంలో మాదిరి ఒకేసారి ఐదారు చిత్రాలు మాత్రం చేయనని చెబుతోంది ఈ బ్యూటీ. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ 'గ్రాజియా ఇండియా' లేటెస్ట్ ఎడిషన్ కవర్ పేజీపై మెరిసిన సామ్.. ఆ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌పై ఆసక్తిక విషయాలను పంచుకుంది. 'ఇకపై సినిమాలతో పాటు అరోగ్యంపై కూడా దృష్టిపెడతాను. గతంలో పోలిస్తే నాలో ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. గొప్ప పనులు చేసే స్థాయికి చేరుకున్నాను. ఇకపై సినిమాలతో పాటు ఫిట్‌నెస్‌పై కూడా ఎక్కువ దృష్టిపెడతాను. మానసిక ఆరోగ్యానికి ఎక్కువ ప్రధాన్యం ఇవ్వాలనుకుంటున్నాను. గతంలో మాదిరి ఒకేసారి ఐదారు సినిమాలు చేయను. తక్కువ సినిమాలు చేసినా..ప్రేక్షకులకు మనసుకు నచ్చే నచ్చే వాటితోనే పలకరిస్తాను. ప్రాజెక్టుల సంఖ్య తగ్గింది.. కానీ, వాటి నాణ్యత కచ్చితంగా పెరుగుతుంది' అతని సమంత చెప్పుకొచ్చింది. సమంత సినిమాల విషయానికొస్తే.. ఆమె నిర్మించిన తొలి చిత్రం 'శుభం' ఇటీవల ప్రేక్షకుల ముందుక వచ్చి మంచి విజయం సాధించింది. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' వెబ్ సిరీస్‌లో నటిస్తూంది. రాజ్‌డీజే దర్శకత్వం వహిస్తున్న ఈ సిరీస్‌లో ఆదిత్యారాయ్ కపూర్, అలీ ఫజల్ కీలక పాత్ర పోషిస్తున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com